జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 17 మే 2026 సంపుటి : 01 సంచిక :114 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏపీలో ఆర్థిక పరిస్థితి
# ఆందోళనకరం

- చంద్రబాబు చెప్పే సంపద సృష్టి ఇదేనా?
- ట్వీట్ చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్
- అభివద్ధిలో దూసుకుపోతున్నామంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు
- ప్రజల దష్టిని మరల్చటానికే అభివద్ధి, సంపద సష్టి అంటూ ప్రచారం చేస్తున్నారు



**అమరావతి**

ఏపీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలు, అవినీతి వలనే ఆర్థిక వ్యవస్థ దెబ్బతినింది. "అభివద్ధిలో దూసుకుపోతున్నామంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దష్టిని మరల్చటానికే అభివద్ధి, సంపద సష్టి అంటూ ప్రచారం చేస్తున్నారు" అని వైఎస్ జగన్ నిలదీశారు. "2025--26 ఆర్థిక సంవత్సరపు కాగ్ నివేదికలు చూస్తే పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. - మిగతా3లో



## డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

- ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం: ప్రధాని మోదీ
- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ

# పిల్లలే సంపద




- మూడో బిడ్డకు రూ.30 వేలు
- నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు: సీఎం చంద్రబాబు
- స్వచ్ఛాంధ్రలో భాగంగా నేటినుంచే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'
- అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ఉంటుంది
- నెలరోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం చేస్తామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈరోజు నుంచే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ఉంటుందని వెల్లడించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో నెలరోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ఉంటుందన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగంగా ప్రతిరోజు క్లీన్‌డ్రైవ్‌లు చేయాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో - మిగతా3లో

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

- లేకుంటే మోదీ బాధ్యత వహించాలి
- 'నీట్' లీకేజీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయి
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి



## ఇకపై అర్హులకే లబ్ధి

- రేషన్ కార్డు వినియోగదారులకు అలర్ట్
- ఈ పని చేయకపోతే రేషన్ బంద్!
- ఈకేవైసీ చేయించుకోకపోతే నిలిచిపోనున్న నిత్యావసరాల పంపిణీ
- రేషన్ కార్డుదారులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలంటున్న అధికారులు



**అమరావతి**

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుల్లోని సభ్యులకు ఉచితంగా బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు. అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా మారింది. ఈ క్రమంలోనే ఈ కార్డులకు ప్రాధాన్యం పెరిగింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి కార్డులోని వివరాలను ఐదు సంవత్సరాలకోసారి అప్‌డేట్ చేసుకోవాలి. ఇందుకోసం లబ్ధిదారులంతా తప్పనిసరిగా - మిగతా3లో



## సీబీఎస్ఈ కీలక నిర్ణయం
## 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం

- సీబీఎస్ఈలో 2026 జులై 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ
- 10వ తరగతికి మాత్రం మినహాయింపు ఇచ్చిన బోర్డు
- మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉండాలని నిబంధన


## క్రీడా విధానంలో
# మార్పులు




- ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందాలంటే అర్హత పరీక్ష తప్పనిసరి
- క్రీడా విధానానికి (2024-29) కీలక సవరణలు
- ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి అర్హత పరీక్ష తప్పనిసరి
- ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది

**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా విధానానికి (2024-29) కీలక సవరణలు చేస్తూ, దానికి సంబంధించిన మార్గదర్శకాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం క్రీడా కోటా రిజర్వేషన్‌ను పొందాలంటే క్రీడాకారులు సంబంధిత నియామక సంస్థ నిర్వహించే పరీక్షకు హాజరై అర్హత మార్కులు (పాస్) తప్పనిసరిగా సాధించాలి. ఈ రిజర్వేషన్ కేవలం మెరిట్ ఆధారంగా అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది. మార్గదర్శకాలు ఈ కింది విధంగా ఉన్నాయి. క్రీడాకారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక హోదాను కలిగి ఉండాలి, రాష్ట్రానికి ప్రాతినిధ్యం - మిగతా3లో



## 102 కిలోమీటర్లు
## రూ. 4450 కోట్లు వ్యయం

- మూడు జిల్లాలను కలుపుతూ సెమీ రింగ్ రోడ్డు
- రాష్ట్రంలో రహదారులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం
- అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరాలను అనుసంధానించేలా సెమీ రింగ్ రోడ్డు

**అమరావతి**

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి, విశాఖపట్నం విజయనగరం జిల్లాలను అనుసంధానించే ఒక సెమీ-రింగ్ రోడ్డును నిర్మించే - మిగతా3లో

## చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి



- దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అమాయక పర్యటకులపై పహల్గాంలో గతేడాది ఉగ్రదాడి
- ఈ క్రమంలో పాక్‌కు ఆపరేషన్ సిందూర్‌తో ధీటుగా బదులిచ్చిన ఇండియా

## బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు



- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ
- ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- వాటిపై వివరణ ఇచ్చిన సీజేఐ
- తన వ్యాఖ్యలను వక్రీకరించారని వెల్లడి

# అనుమతులున్న రీచ్ లలోనే ఇసుక తవ్వకాలు

**57 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ అవసరం.**

**అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే కఠిన చర్యలు.**

**మైన్స్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి**

**తాళ్లపూడి, మే 16, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లాలో ఎటువంటి అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుట లేదని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యావరణ అనుమతులు పొందిన ఓపెన్ సాండ్ రీచ్ లు, డీ సిల్టేషన్ రీచ్ లు మరియు పట్టా భూములలో మాత్రమే ఇసుక తవ్వకాలకార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 64 ఇసుక రీచ్ లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో డీ-సిల్టేషన్ రీచ్ లు, పట్టా భూములలోని ఇసుక రీచ్ లు మరియు సెమీ- మెకనైజ్డ్ రీచ్ లు ఉన్నాయన్నారు. పైన పేర్కొన్న ఇసుక రీచ్ లలో 13.05.2026 నాటికి సుమారు 94 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. అదనంగా సుమారు 57 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాల కోసం అవసరమైన పర్యావరణ అనుమతులు పొందిన అనంతరం వర్క్ ఆర్డర్లు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక ఇసుక విక్రయ ధరలను రీచ్ లను బట్టి నిర్ణయించారు. సెమీ మెకనైజ్డ్ రీచ్ లలో టన్ను ఇసుక ధర రూ.95/ పట్టా భూములలో రూ.158/- మరియు డీ-సిల్టేషన్ రీచ్ లలో రూ. 229/- గా నిర్ణయించడం జరిగిందన్నారు. పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 1 వ తేదీ నుండి అక్టోబర్ 15 వ తేదీ వరకు వర్షాకాలం కారణంగా ఇసుక తవ్వకాల కార్యకలాపాలు నిలిపివేస్తామన్నారు. ఈ నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఇసుక కొరత తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు చేపట్టినట్లు జిల్లా యంత్రాంగం.తెలిపింది. మాన్సూన్ కాలంలో ఇసుక అవస రాలను తీర్చుటకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో ప్రత్యేక మాన్సూన్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కొవ్వూరు, నిడదవోలు, పెరవలి, సీతానగరం మరియు తాళ్ళపూడిమండలాల పరిధిలో మొత్తం 39 స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ప్రస్తుతం సుమారు 10.70 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేయబడినట్లు అధికారులు. వెల్లడించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్, రవాణా, రెవెన్యూ మరియు గనుల శాఖల సమన్వయంతో రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు డివిజన్లలో జిల్లా మరియు డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ బృందాలు అక్రమ ఇసుక రవాణా, అధిక ధరలకు విక్రయాలు మరియు ఉచిత ఇసుక పంపిణీలో జరిగే దుర్వినియోగాలను అరికట్టేందుకు ఈ బృందంనిరంతర పర్యవేక్షణ చేపడుతుందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఎటువంటి ఇసుక కొరత లేదని, అయినప్పటికీ కొన్ని పత్రికలలో ప్రతికూల వార్తలు ప్రచురించబడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎవరైనా ఇసుకనుఅధిక ధరలకువిక్రయించినట్లు తగిన ఆధారాలతో జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన యెడల సంబంధిత వారిపై కఠినచర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇసుక కు సంబందించి ఫిర్యాదులు కొరకు జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, రాజమండ్రి



కార్యాలయ టొల్ ఫ్రీ నెం 1800-425-6023. సంప్రదించవచ్చు అన్నారు.

## బద్వేల్ లో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో ఆర్డిఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మరియు వ్యాపారస్తులు ప్లాస్టిక్ రహిత బద్వేల్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్" అనే థీమ్ తో పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచిస్తూ, ప్రత్యామ్నాయంగా జనపనార సంచులు, గుడ్డ సంచులు మరియు స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. పర్యావరణానికి మరియు మానవ ఆరోగ్యానికి హానికరమైన ప్లాస్టిక్ కవర్లు, కప్పుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ తహసీల్దార్ ఎస్. పీర్ మున్ని, బద్వేల్ పట్టణ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ, ఎక్సైజ్ సీఐ సీతా రామి రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ నయీమ్ ఇతర శాఖల ఉన్నత అధికారులు,మెప్మా మున్సిపల్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యువతను లక్ష్యంగా చేసుకున్న డ్రగ్స్ ముఠాలపై బాపట్ల పోలీసుల ఉక్కుపాదం

**రైలులో తరలిస్తున్న 6.9 కిలోల గంజాయి**

**స్వాధీనం -- కేరళ నిందితుడి అరెస్ట్**

**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో చిన్నగంజాం పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని కేరళకు చెందిన పాత నేరస్థుడిని అరెస్ట్ చేశారు.రైళ్లలో జరుగుతున్న అక్రమ రవాణాపై స్థానిక పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో కేరళ రాష్ట్రానికి చెందిన సుహైబ్ రెహమాన్ (30) అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతడి ట్రావెల్ బ్యాగ్‌లో 6.940 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు.పోలీసుల విచారణలో ఒడిశాలోని రాయ్‌గడ్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద రూ.30 వేలకుపైగా చెల్లించి గంజాయి కొనుగోలు చేసి, రైలుమార్గంలో కేరళకు తరలిస్తున్నట్లు తేలింది. నిందితుడిపై గతంలో కేరళలో నాలుగు గంజాయి కేసులు, ఒక దాడి కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసు వివరాలను ఇంకొల్లు సర్కిల్ సీఐ ఎం. రామానాయక్, చిన్నగంజాం ఎస్ఐ రమేష్ వెల్లడించారు. నిందితుడిని న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న మత్తు పదార్థాల నెట్‌వర్క్‌ను పూర్తిగా అణచివే యడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. గంజాయి, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు నాశనం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 9 కేసుల్లో 53 మందిని అరెస్ట్ చేసి సుమారు 273 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన స్టేషన్లు, రైళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో 29.5 కిలోల గంజాయితో పాటు యువతను ఆకర్షించే 70 గంజాయి చాక్లెట్లు కూడా పట్టుకున్నట్లు వెల్లడించారు. విద్యాసంస్థలను కేంద్రంగా చేసుకుని సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్‌లో






భాగంగా పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో నిషేధిత పదార్థాలు విక్రయిస్తున్న 1,725 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.అరెస్టులు మాత్రమే కాకుండా అవగాహన ద్వారానే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్న ఎస్పీ, జిల్లాలో ఇప్పటి వరకు 647 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి విక్రయం, రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించడానికీ వెనుకాడబోమని హెచ్చరించారు

## శనగ రైతులకు అండగా ప్రభుత్వం

**పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి ప్రయత్నాలతో కొనుగోళ్లకు మార్గం**



**పర్చూరు మే 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** శనగ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల వద్ద మిగిలి ఉన్న శనగ నిల్వలను ప్రభుత్వమే కొనుగోలు చేయనున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. సోమవారం నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు.రైతులు మద్దతు ధర లేక నష్టపోకుండా చూడాలని ఎమ్మెల్యే ఏలూరి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించినట్లు చెప్పారు. సీఎం కార్యదర్శి రాజమౌళితో అధికారుల సమక్షంలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో కొనుగోళ్లపై స్పష్టమైన ఆదేశాలు వెలువడినట్లు తెలిపారు.మధ్యవర్తుల ప్రభావం లేకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వ కేంద్రాలకు పంటను తీసుకురావాలని సూచించారు.

# చిన్నగంజాం తీరానికి కొత్త వెలుగు

**బ్యాక్‌వాటర్--మడ అడవులతో ప్రత్యేక**

**టూరిజం హబ్‌గా రూపుదిద్దుకునే దిశగా అడుగులు**

**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా తీర ప్రాంతాల్లో మరో పర్యాటక అద్భుతంగా చిన్నగంజాం మండలాన్ని తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రకృతి అందాలు, బ్యాక్‌వాటర్ విస్తీర్ణం, మడ అడవుల సౌందర్యాన్ని ఆధారంగా చేసుకుని ఈ ప్రాంతాన్ని రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా స్పష్టం చేశారు.శనివారం రొంపేరు అమీన్ నగర్ నుంచి ఎటిమోగ వరకు బ్యాక్‌వాటర్ ప్రాంతంలో బోట్ ప్రయాణం నిర్వహించిన కలెక్టర్, అక్కడి సహజ వనరులు, మడ అడవులు, తీర ప్రాంత పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో అటవీ, మత్స్య, పర్యాటక, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక, చీరాల బీచ్‌ల తరహాలో చిన్నగంజాం పరిధిలోని బీచ్‌లను కూడా పర్యాటకులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి అందాలను కాపాడుతూ పర్యాటక అభివృద్ధి జరిగేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాలను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.మత్స్యకార కుటుంబాలతో పాటు మహిళా సంఘాలకు కూడా పర్యాటక రంగం ద్వారా ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. స్థానిక మహిళలు చేపల వంటకాలు, ఫ్రైలు, సంప్రదాయ ఆహార పదార్థాలతో పర్యాటకులను ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే క్లాత్ బ్యాగుల తయారీ వంటి చిన్న పరిశ్రమలకు బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. శని, ఆదివారాల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని



అధికారులు అభిప్రాయపడ్డారు. చిన్నగంజాం తీర ప్రాంతం ప్రకృతి, పర్యాటకం, జీవనోపాధి ఈ మూడు రంగాలకు సమాన ప్రాధాన్యం కలిగిన కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పర్యటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, డీఎఫ్‌వో రవి శంకర్, పర్యాటక శాఖ ఇన్‌చార్జి ఆనంద్ సత్యపాల్, మత్స్యశాఖ డీడీ శ్రీనివాస్ నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి వినయ్, తహసీల్దార్, ఎంపీడీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలి

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్లో జరిగిన సనత్నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించి ఎంపిక చేసిన బూత్ లెవెల్ అసిస్టెంట్లతో కూడిన ఈ సమావేశంలో కేటీఆర్ వారికి ఎస్ఐఆర్ పైన దిశానిర్దేశం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా "కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలి" అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉన్నది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ను పక్కన పెట్టి, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకువస్తారు. తమకు వ్యతిరేకంగా ఉన్న పార్టీల ఓటర్లను, వారి మద్దతు దారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ప్రాంతీయ పార్టీలు ఉన్న రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ను అడ్డగోలుగా వినియోగించడం వంటి అనేక ఆరోపణలున్నాయి. ఎస్ఐఆర్ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ లేనే లేదు.. కేవలం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చిన గాలి గత్తర వల్ల కొంత కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలో తక్కువ ఉన్న పార్టీ బీజేపీ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్నది కూల్చివేతలే. నగరంలో కనీసం తాగునీటి సరఫరా, దోమల నియంత్రణ వంటి అంశాలను కూడా నిర్వహించలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదరి అన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

**కరీంనగర్ సిపి గౌష్ ఆలం**

**కరీంనగర్ :** రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ బజరంగ్ దళ్,గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా,తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించ కూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే,తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం,1977 ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.వ్యూహాత్మక ప్రాంతాలలో 6 చెక్‌పోస్టులుపశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు,52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని..కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

## కరీంనగర్ అభివృద్ధికి 895 కోట్లు కేంద్రం పచ్చజెండా

**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 895 కోట్లతో ప్రతిపాదించిన మూడు ప్రాజెక్టులకు అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ చొరవతో రహదారులు వరద నివారణ, వ్యర్థాల నిర్వహణ పనులకు ఈ నిధులు అందనున్నాయి. ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర అధికారుల బృందం నగరానికి రానుంది మంత్రి సంజయ్ కృషితో కరీంనగర్ మోడల్ సిటీగా మారనుందని అధికారులు తెలిపారు.

# స్వచ్ఛ బాపట్ల కోసం ప్రజల భాగస్వామ్యం అవసరం

**మార్కెట్ బజారులో ఎమ్మెల్యే పారిశుధ్య కార్యక్రమం**

**బాపట్ల మే 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల పట్టణంలోని 19వ వార్డు మార్కెట్ బజారులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్వయంగా చేతిలో ఊడ్చె పట్టుకుని రోడ్లపై చెత్తను తొలగిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గాన్ని పరిశుభ్రత, పచ్చదనంలో ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. మార్కెట్ ప్రాంతాల్లో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని వ్యాపారులు, ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ రహిత బాపట్ల నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవ స్థను మెరుగు పరచడంతో పాటు పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ అధికా రులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమమూ విజయవంతం కాదని, స్వచ్ఛ ఆంధ్ర ను ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి ఇంటి బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ




సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, 19వ వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కొండంత అండగా 'చంద్రన్న బీమా'





------ ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

గ్యాస్ ప్రమాదంలో మరణించిన దంపతుల కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం

**హోళగుంద/ఆలూరు,మే 16, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు పునరుద్ఘాటించారు. గత ఏడాది ఆలూరు మండలం కురవల్లి గ్రామంలో జరిగిన ఘోర గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదంలో ఓ దంపతులు దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ కుటుంబానికి 'చంద్రన్న బీమా' పథకం కొండంత అండగా నిలిచింది. ప్రమాదంలో మరణించిన దంపతులకు చంద్రన్న బీమా కింద ఒక్కొక్కరికి 5,00,000/– (ఐదు లక్షల రూపాయలు) చొప్పున మొత్తం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరయింది. ఈ మేరకు మంజూరైన చెక్కులను ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు ఈరోజు బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి, వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు మాట్లాడుతూ "విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.నాడు ప్రమాదం జరిగినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం చంద్రన్న బీమా ద్వారా 10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పూర్తి మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామానికి చెందిన ముఖ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. సకాలంలో స్పందించి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్,టీడీపీ శ్రేణులకు బాధ్యత కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

--- టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున

ఎల్లార్తిలో తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తులు





**హోళగుంద, మే 16, ప్రజా జ్యోతి న్యూస్ –** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున పిలుపునిచ్చారు.ఎల్లార్తి గ్రామంలో శనివారం తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులతో పాటు పంచాయతీ సిబ్బందితో ముమ్మరంగా శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు పరిశుభ్రత కార్యక్రమాన్ని గ్రామంలో ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రతి గ్రామం స్వర్ణాంధ్ర – నవ్యాంధ్ర దిశగా అడుగులు వేయాలి అన్నదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లార్తి చిదానంద తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు.

# స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం






"పరిశుభ్రమైన గ్రామమే.. ప్రగతికి మూలస్తంభం"

ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

**హోళగుంద/ఆలూరు, మే 16, ప్రజా జ్యోతి న్యూస్** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా గ్రామాల పరిశుభ్రతకై కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వైకుంఠంజ్యోతి అన్నారు. శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న "చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని, అలాగే ఆ వ్యర్థాల నుండి ఉపయోగకరమైన సంపదను, నాణ్యమైన ఎరువులను ఎలా తయారు చేస్తున్నారనే ప్రక్రియను ఆమె నిశితంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులతో మాట్లాడి, కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు గ్రామాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.మనమందరం కలిసి స్వచ్ఛ గ్రామం –– ప్లాస్టిక్ రహిత గ్రామం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం. శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డిలు





**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 16 జిల్లా** కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి నెల కూడా కార్యక్రమం మూడవ శనివారం అవగాహన కల్పించుకుంటూ అలాగే ఆ నెల కూడా ఆ గ్రామంలో గాని లేకపోతే ఆ పట్టణంలో గానీ ఒక ప్రత్యేకమైనటువంటి అంశాన్ని తీసుకుని కల్పించడం కాకుండా అక్కడ పూర్తిగా ఇంప్లిమెంట్ చేయాలని కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు . మండలంలోని కొండపేట గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి ఈ ప్రోగ్రాం ని కార్యక్రమం మన జిల్లాలోని మైదుకూరు పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం జరిగింది. అప్పటినుంచి ప్రతినెలా కచ్చితంగా మూడవ శనివారం యొక్క కార్యక్రమాన్ని మన ఉంటున్నటువంటి పరిసరాలను అలాగే మన గ్రామాన్ని మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కాకుండా లో ముందుకు తీసుకెళ్లాలని చెప్పేసి ఈ కార్యక్రమంలో అందరూ కూడా పాల్గొనడం జరుగుతుంది మాట చెప్పారు రోజుకి మూడో శనివారం ఏదైతే ఉందో ఆరోజుకి మనం అందరం కూడా పార్టిసిపేట్ చేస్తున్నాం కానీ తరువాత ఈ ఒక్క కార్యక్రమాన్ని సమర్ధవంతంగా గ్రామస్థాయిలో అమల్లోకి రావట్లేదు అనేవి కొంతవరకు వాస్తవం అది నిజమైనటువంటి కూడా ఎందుకంటే మాకు ఈ విధంగా తెలియజేసినందుకు వారికి ధన్యవాదాలు మనందరి కూడా సీరియస్ ఈరోజు మొత్తం జిల్లా యంత్రాంగం అంతా కూడా అలాగే ఎమ్మెల్యే కమలాపురం ఎమ్మెల్యే గొప్ప కృష్ణ చైతన్య రెడ్డి అందరు కూడా ఈ ఒక్క కార్యక్రమం పైన దృష్టి పెట్టి ఇంతమంది మన అధికారులు ఇక్కడ ఉన్నప్పుడు దీని యొక్క అమలు బాధ్యతలు అయిపోయిన తర్వాత అందరూ

## సిఎం నారా చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :– యం. నరేష్. పాతపట్నం** గోవిందరావు బాగున్నావా అని ఆప్యాయంగా సీఎం పలకరింపు. ఎమ్మెల్యే గా పనితీరు బాగుందని సీఎం కితాబు శ్రీకాకుళం జిల్లా,నరసన్నపేట నియోజకవర్గంలో ఈరోజు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని హెలిపాడ్ వద్ద కలిసి స్వాగతం పలికిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ సందర్భంగా సీఎం ఆత్మీయంగా భుజంపై చేయి వేసి గోవిందరావు బాగున్నావా అంటూ పలకరిస్తూ పనితీరు బాగుందని కితాబిచ్చారు అనంతరం సీఎం గారితో కలిసి సభలో పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై ప్రమాణం చేయడం జరిగింది.

## ఏజెన్సీలోఈనిర్ణయంతగునా తంబు వేస్తేనే బియ్యం!..

**లేకుంటే నో.నో.నో!..చిన్నమట్టపల్లి మాజీ సర్పంచ్ పిట్టా రామారావు!..**



**వి.ఆర్.పురం,మే16(ప్రజాజ్యోతిప్రతినిధి)** తంబు,వేస్తేబియ్యం,లేకుంటే నో నో నో,అంటూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏజెన్సీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, చిన్నమట్టపల్లి, మాజీసర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టి సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు,ఆరోపించారు.శనివారం గుండుగూడెం గ్రామంలో స్థానికులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ కార్డు ప్రవేశపెట్టి తంబువేస్తే బియ్యం, ఇస్తామని ప్రజల్నిఇబ్బంది పెడుతున్నతీరు అభ్యంతరంగా ఉందని ఆరోపించారు.పని నిమిత్తము,లేఖ ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే హాస్పటల్ గాని వెళ్ళిన సందర్భంలో బియ్యం కూడా తీసుకోని సందర్భాలు ఉన్నాయని,ఏజెన్సీ ప్రాంతంలో ఈపద్ధతి సరికాదని, సూచించారు. గత ప్రభుత్వాలు లాగా ఇస్తే ప్రజలకి మేలుజరు గుతుందన్నారు.అలాగే బియ్యం తీసుకోవాలంటే గంటల తరబడి లైన్లో నిలబడి బియ్యం తీసుకునే పరిస్థితి తెచ్చిన కూటమి ప్రభుత్వం,స్మార్ట్ కార్డుల వారిగా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశ కార్యక్రమంలో పాయం సత్యనారాయణ, ఉయక లక్ష్మణరావు,పిట్ట లక్ష్మయ్య, రాజు, పి వెంకయ్య, జయరాజు,పి నాగేశ్వరరావు, చుక్కమ్మ,విజయ, లక్ష్మి,చారి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కి ఎంపికైన క్రీడాకారిణి కి అభినందన......



**చాగలమర్రి , మే 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న పల్లవి క్రీడాకారిణి జాతీయస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైంది. ఈ విద్యార్థిని ఈనెల 5వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు కర్నూలు జిల్లా గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామేదానంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో నంద్యాల జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనది. ఈ సందర్భంగా ఈ విద్యార్థిని నంద్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ చైర్మన్ శ్రీముల్లా షబ్బీర్ అహ్మద్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మంచి ఆట తీరు కనబరిచి రాష్ట్ర జట్టును విజయపథంలో నడిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ విద్యార్థినికి క్రీడలలో అత్యున్నత స్థాయికి చేరడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. క్రీడలతోపాటు చదువులో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ విద్యార్థిని అభినందన కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పిడి దాదా పీర్ మరియు నంద్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ సుబ్బయ్య , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు వినతి పత్రం అందించిన వెటర్న్ జర్నలిస్టులు



**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 16:::** 60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం శాసనసభ్యులు పుత్త .కృష్ణ చైతన్య రెడ్డి రెడ్డికి చెన్నూరు మండలంలోని బయనపల్లి గ్రామానికి వచ్చిన కలెక్టర్, శ్రీధర్ చెరుకూరి, శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి వినతి పత్రం అందజేశారు కలెక్టర్ శాసనసభ్యులకు వినతిపత్రం అందించిన వెటరన్ జర్నలిస్టులు చీర్ల, చెన్నయ్య, నాణెంపల్లి గోపాలకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు అదేవిధంగా మంజూరు చేయాలని వారిని కోరారు అంటే

# దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి

**పెట్రోల్, డీజిల్ పైన పెంచిన**

**ధరలను నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిరసన**

**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహ రించుకోవాలని, దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహిస్తూ, రాజీనామా చేస్తూ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ లీటర్ కు మూడు రూపాయల 24 పైసలు, డీజిల్ లీటరుకు మూడు రూపాయల 14 పైసలు కమర్షియల్ గ్యాస్ మీద 998 రూపాయలు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది. దీనివలన నిత్యవసర వస్తువులు ధరలు మోటార్ రవాణా రంగం చార్జీలు భారీగా పెరిగి ప్రజల యొక్క కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయే పరిస్థితి ఉన్నది. దీని అంతటికి కారణం మోడీ ప్రభుత్వం అసమర్థత, అవినీతి, కార్పొరేట్ కంపెనీల కు కొమ్ము కాయడం దేశం అప్పుల పాలై తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నది. మోడీ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానా లే వీటికి కారణమని, మోడీ ప్రభుత్వం రష్యా నుండి చౌకగా వస్తున్న ఆయిల్ ను కొనుగోలు చేయకుండా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు భయపడి పోయి వాణిజ్య ఒప్పందాలను, ఆయిల్ దిగుమతికి అమెరికా తో అంగీకరించడంతో అధిక ధరలను పెట్టి కొనుగోలు చేయడంతో ఆ భారం అంతా దేశ ప్రజల మీద మోపడం జరిగినది. మోడీ 12 సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో




పెట్రోల్ డీజిల్ గ్యాస్ ద్వారా 30 లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి నిలువు దోపిడీ చేయడం జరిగినది. అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గిన తగ్గించకుండా కస్టమ్స్ సుంకం, వ్యవసాయ సెస్, రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ అన్నీ కలిపి వసూలు చేయ డం జరుగుతున్నది. కమర్షియ ల్ గ్యాస్ ధరలను పెంచడంతో గ్యాస్ కు అధిక ధరలను చెల్లించలేక బ్లాక్ మార్కెట్లో గ్యాస్ ను కొనుగో లు చేయలేక హోటల్ రంగం పూర్తిగా కుదేల్ కావడం జరుగుతున్నది. దీని వలన అనేకమంది పేదలు తమ ఉపాధిని పోగొట్టుకొని రోడ్డు పాలు కావడం జరుగుతు న్నది. మోడీ ఆర్థిక విధానాలు పూర్తి వైఫల్యం చెందుతుందని మొదటి నుంచి మోడీ ఆర్థిక విధానాలను, పరిపాలనను వామపక్ష పార్టీలు మేధావులు ప్రతిపక్ష పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతున్నది. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తూ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్ సత్తార్, పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్, సాయి, ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు రామ్ దాస్, నారాయణ, భాష, మస్తాన్, నెట్టప్ప తదితరులు పాల్గొనడం జరిగినది.

# మన!..వి.ఆర్.పురంమండలంలో








**ఘనంగా"స్వచ్ఛఆంధ్ర-స్వర్ణఆంధ్ర(సా.సా)"దినోత్సవం!..**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్!..**

**వి.ఆర్.పురం,మే16(ప్రజాజ్యోతి ప్రతినిధి)** కమిషనర్, పంచాయతీరాజ్&గ్రామీణాభివృద్ధిశాఖ,ఆదేశాలమేరకు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో,అన్నీగ్రామ పంచాయతీల్లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" (సా.సా) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చాలనిఆదేశాలనుసారంవి.ఆర్.పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి,పి. ఇమ్మానుయేల్,అధ్యక్షతన, ఈరోజు మూడవశనివారం,16.05.2026 న మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీలలో,(సా.సా) దినోత్సవాన్నివిస్తృత స్థాయిలో నిర్వహించడం జరిగినదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్,వివరించారు. శనివారం,ఈ నెల థీమ్ గ్రీన్ ఎంటర్ అప్రీసియన్స్,ఆంధ్రా, ఈ థీమ్పై ప్రత్యేక దృష్టి సారించి, కమిషనర్,ఆదేశాల మేరకు క్రింది కార్యక్రమాలు చేపట్టడం జరిగిందిని తెలిపారు. ఎస్.హెచ్.జి,లు, యువత,వ్యర్థ కార్మికులను,గ్రీన్ ఎంటర్ప్రైజెస్ వైపు ప్రోత్సహించాలని,రీసైక్లింగ్, కంపోస్టింగ్, అప్సైక్లింగ్, రిపేర్ రీయూజ్,ఆధారిత వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు.పంచాయతీ కార్యదర్శులు,ఎస్.హెచ్.జి, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఎస్.డబ్ల్యూ.పి.సి, నిర్వహణను,ఎస్.హెచ్.జి,లకు అప్పగించేందుకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఇంటి వద్దనే పొడి చెత్తను వేరుచేసి, సంచుల్లో నిల్వచేసి,గ్రీన్ అంబాసిడర్లు,స్వచ్ఛరథం ఆపరేటర్లకు,ఇవ్వాలని ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.దుకాణదారులకు సింగిల్ యూస్,ప్లాస్టిక్ వస్తువులు విక్రయించవద్దని, దానికి బదులుగా తక్కువధర కలిగిన క్లాత్ బ్యాగ్స్,ఉపయోగించాలని సూచించారు.మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు,కారం లక్ష్మి, మాట్లాడుతూ,ప్రజలందరూ ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, మన చుట్టుపక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అందుకు మన ఇంట్లో ఏర్పడే తడిచెత్త,పొడిచెత్తను వేరుచేసి పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వాలని, పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శ్రీ బొర్రా నరేష్ కుమార్,జనసేన పార్టీ, మండల అధ్యక్షులు మూలకాల సాయికృష్ణ, మాట్లాడుతూ, "పచ్చదనం-పరిశుభ్రతలో భాగంగా మన ప్రభుత్వం,ఈ సా.సా, కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆదేశానుసారం,ప్రజలందరూ ఈ సూచనలను తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.అన్నీ గ్రామపంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు,పాఠశాలలు, అంగన్వాడీలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించాలని, అవసరమైన చోట పునర్వినియోగ పాత్రలు వినియోగించాలని, దుకాణదారులకు అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు,అన్నీ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామాజిక భాగస్వామ్యంతోనే డెంగ్యూ నియంత్రణ





**జాతీయ డెంగ్యూ దినోత్సవం - వైద్యుల అవగాహన ర్యాలీలు**

**నిల్వ నీటిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్న వైద్య అధికారులు**

**ఎటపాక, మే 16 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరీదేవిపేట, లక్ష్మీపురం, నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో స్థానిక వైద్య అధికారులు డాక్టర్ దుర్గాప్రసాద్ (నెల్లిపాక పిహెచ్సి), డాక్టర్ శ్రీదేవి (గౌరీదేవిపేట పిహెచ్సి)ల నేతృత్వంలో ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీతాపురం, లక్ష్మీపురం, నెల్లిపాక గ్రామాల ప్రధాన కూడళ్లలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు భారీ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. "డెంగ్యూను తరిమికొడదాం -- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం" అంటూ నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు డా. దుర్గాప్రసాద్, డా. శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. డెంగ్యూ నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా "చెక్ -- క్లీన్ -- కవర్" (పరిశీలించండి -- శుభ్రం చేయండి -- మూతలు పెట్టండి) అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేసినట్లు వారు వెల్లడించారు. డెంగ్యూ వ్యాప్తి చేసే దోమలు ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉండే స్వచ్ఛమైన నీటిలోనే పెరుగుతాయి.ప్రతి శుక్రవారం కేవలం 10 నిమిషాలు కేటాయించి ఇళ్లలోని నీటి నిల్వలను పరిశీలించాలి. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. నీటి పాత్రలపై తప్పనిసరిగా మూతలు పెట్టాలి అని వైద్యులు ముఖ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, పి.హెచ్.ఎన్, హెచ్.వి. లక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు చేద్దాం వారంలో ఒక్కసారైనా ఒక్కరోజైనా

**తెలుగుదేశం పార్టీ మండల**

**అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,మే16 (ప్రజాజ్యోతిప్రతినిధి)** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలను గౌరవిస్తూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఇంధన పొదుపు అనే కార్యక్రమా న్నిచేపట్టారని,అదే స్ఫూర్తితో కనీసం వారంలో ఒక్కసారైనా, ఒక్కరోజైనా,ఇంధన పొదుపు కార్యక్రమాన్ని ప్రజలందరూ,వాహన దారులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పిలుపునిచ్చారు.శనివారం స్వర్ణాంధ్ర-స్వశ్చఆంధ్ర,(సా.సా)కార్యక్రమానికి సైకిల్ పై హాజరై అందరికీఆదర్శంగా నిలిచారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేను లోకల్లో సైకిల్ పై వెళ్లికార్యక్రమాలు నిర్వహిస్తానని,ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూనే అందరికీ ఆదర్శంగా ఉంటానని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పై గౌరవం,ప్రధాని నరేంద్ర మోదీ,ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ప్రతీకార్యక్రమాన్ని వీలైనంతవరకు సైకిల్ పై తిరుగుతానని తెలిపారు.ఇదే స్ఫూర్తిని అనుసరిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని వివరించారు. సైకిల్ పై ప్రయాణం ఇంధన పొదుపుతో పాటు ఆరోగ్యానికి అనువుగా ఉంటుందని సూచించారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు అవగాహన కల్పించిన ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు!





**పోరుమామిళ్ల, అర్బన్ మే 16(ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ విజిట్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు పథకం నియమ నిబంధనలపై అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు బి. దస్తగిరమ్మ. ఎ.రవికుమార్ తో కలిసి టెక్నికల్ అసిస్టెంట్ ఎస్. వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఉపాధి హామీ కింద ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న రోజువారీ గరిష్ట వేతనం రూ. 307లను పూర్తిగా పొందాలంటే కూలీలు ఎంత మేర పని చేయాలి, ఏ విధంగా చేయాలి అనే విషయాలపై కూలీలకు విపులంగా వివరించారు. నిర్దేశిత కొలతల ప్రకారం నాణ్యతతో కూడిన పనిని పూర్తి చేసినప్పుడే పూర్తి స్థాయి వేతనం లభిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం, కూలీలు ఇప్పటివరకు చేసిన పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, టేపులతో కొలతలు తీసుకున్నారు. పనుల్లో పారదర్శకత, నాణ్యత పాటించాలని, వేసవి దృష్ట్యా కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు సజావుగా సాగేలా సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

## ప్లాస్టిక్ రహిత గుంతకల్లును నిర్మించి మనల్ని మనమే కాపాడుకుందాం కమిషనర్ లక్ష్మీదేవి


**ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లు బదులుగా**

**బట్ట సంచులు వాడుదాం కమిషనర్**




**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** ప్లాస్టిక్ రహిత గుంతకల్లును నిర్మించి కాలుష్యం మరియు సంబంధిత ఆరోగ్య సమస్యల నుండి మనల్ని మనమే కాపాడుకుందాం అనే లక్ష్యంతో గుంతకల్లు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మే-2026 నెల మన లక్ష్యం ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఏం.లక్ష్మీ దేవి పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు,. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, పర్యావరణానికి ప్లాస్టిక్ భూతం ఏ విధంగా నష్టం కలిగిస్తుందో తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులనే వినియోగించాలని, పట్టణ వ్యాపారస్తులు ప్లాస్టిక్ రహిత గుంతకల్లు ను మార్చడానికి సహకరించాలనికోరారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,చెట్లను నాటి మనల్ని మనమే కాపాడుకుం దామని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరు అయిన సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ.ఎం.డి,చల్లని కబురు చల్లని వార్త అండమాన్‌కు రుతుపవనాలుమనకి ఎప్పుడో తెలుసా






**వి.ఆర్.పురం,మే16(ప్రజాజ్యోతి ప్రతిజినిది)** చల్లని వార్త .. అండమాన్‌కు రుతుపవనాలు.. మనకి ఎప్పుడో తెలుసా ?భారత వాతావరణ శాఖ (ఐ.ఎం.డి)ఒక చల్లని కబురు అందించింది. అండమాన్ సముద్రంలోకి నైరుతి రుతుపవనాలు అధికారికంగా ప్రవేశించాయి.దీంతో దేశంలో వర్షాకాలం మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ నెల చివరివారంలో రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐ.ఎం.డి, అంచనా వేస్తోంది.అనంతరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు ప్రారంభమయ్యే అవకాశంఉంది.రుతుపవనాల ప్రస్తుత స్థితి, నైరుతిమరియు ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో,అలాగే అండమాన్ మరియు నికోబార్ దీవులలో రుతుపవనాలు విస్తరించాయి. ఆగ్నేయ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా బుతుపవనాలు ప్రవేశించాయి.ఇకపోతే,మరో మూడు నుండి నాలుగు రోజుల్లో ఈ రుతుపవనాలు మరింత విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఐ.ఎం.డీ ప్రకటించింది.ఈనెలలోపు భారతదేశంలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రాథమికంగా మే 26ని రుతుపవనాల ప్రవేశానికి సూచించినప్పటికీ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఆతేదీకి నాలుగు రోజులు ముందుగా లేదా వెనుకగా రుతుపవనాలు కేరళనుతాకే అవకాశం ఉంది.అంటే, మే చివరి వారంలో ఎప్పుడైనా కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని స్పష్టమైంది. సాధారణ రుతుపవనాల చలనం: సాధారణంగా భారత వాతావరణ అంచనా ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 1 నాటికి కేరళలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి.అక్కడి నుండి రుతుపవనాలు ఉత్తరదిశగా కదులుతూ,క్రమంగా దేశంలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన తేదీ నుండి,అవి విస్తరించిన ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభ మవుతాయి. ఈవర్షాకాలం సాధారణంగా సెప్టెంబర్ వరకు కొన సాగుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడు?రుతుపవనాలు కేరళలో ప్రవేశించినతర్వాత,అవి ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికి విస్తరిస్తాయి.ఆ తర్వాత రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు మరియు తెలంగాణ రాష్ట్రానికి విస్తరించి వర్షాలు కురిపిస్తాయి.గత ఏడాదితో పోలిక: గత ఏడాది (2025), రుతుపవనాలు సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే కేరళలో ప్రవేశించాయి.అరేబియా మహాసముద్రంలో ఏర్పడిన అల్పపీడన వ్యవస్థ మరియు అనుకూల వాతావరణ పరిస్థితులు దీనికి కారణమయ్యాయి. 2009 తర్వాత గత ఏడాదే రుతుపవనాలు అత్యంత ముందుగా ప్రవేశించాయి.ఆ సమయంలో కేరళలో భారీనుండి అతిభారీ వర్షాలు మరియు బలమైన ఈదురుగాలులు కారణంగా కొన్నిరాష్ట్రాలకు రెడ్ అలర్ట్ కూడా ప్రకటించారు.

# సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసి పేదల కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు

**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు మరియు ఇతర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు "పెద్ద కొడుకు"లా అండగా నిలుస్తూ. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి వేల కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నార ని, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆయన క్యాంప్ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి హాజరై 76 మందికి 30,28,882 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న వారికి పేదవారి కుటుంబానికి పెద్ద కొడుకుల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తు న్నారని తెలిపారు. శనివారం రోజున గుంతకల్లు నియోజక వర్గం దాదాపు 76 మందికి గాను 30, 28,882 రూపాయల చెక్కులు అందించామని, మన గుంతకల్లు నియోజకవర్గం లో దాదాపుగా 828 మంది గాను 5 కోట్ల 16 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# నంద్యాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా, ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా గాంధీ చౌక్ మార్కెట్ బజారులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**

**పాల్గొన్న మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు మున్సిపల్ అధికారులు**

**ప్లాస్టిక్ ఇస్తే నిత్యావసర వస్తువులు అందించే సరికొత్త కార్యక్రమం ప్రారంభం**

**నంద్యాల, మే 16 : ప్రజాజ్యోతి** నంద్యాల పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల గాంధీ చౌక్ నందలి మార్కెట్ బజారులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ , కలెక్టర్ రాజకుమారి స్వయంగా పారిశుధ్య పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గాన్ని పచ్చదనం, పరిశుభ్రతలో రాష్ట్రంలోనే ఒక ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ముఖ్యంగా మార్కెట్ బజార్ వంటి రద్దీగా ఉండే వ్యాపార ప్రాంతాల్లో వ్యాపారస్తులు, ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్లపై, డ్రైనేజీలలో వేయకుండా, మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు, నిరంతర పారిశుధ్య పనుల పర్యవేక్షణకు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. "ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు. 'స్వచ్ఛ ఆంధ్ర' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మన ఇంటి బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి" అని పిలుపునిచ్చారు.



**ప్లాస్టిక్ ఇస్తే... నిత్యావసరాలు**

సరికొత్త వినూత్న కార్యక్రమం స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ 100% నియంత్రణకై చేపట్టిన వినూత్నమైన "వేస్ట్ ప్లాస్టిక్ కొనుగోలు (మార్పిడి) కేంద్రాన్ని" మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి కలిసి ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం వల్ల, ఖాళీ స్థలాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి జరిగే హానిని అరికట్టేందుకు ప్రజల సహకారంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మున్సిపల్ యంత్రాంగం రూపొందించింది. ఈ కేంద్రం ద్వారా ప్రజలు తమ వద్ద ఉన్న వాడిన ప్లాస్టిక్ కవర్లను మున్సిపాలిటీ వారికి అప్పగిస్తే బహుమతులు అందజేస్తారు 1 కేజి ప్లాస్టిక్ కవర్లు ఇస్తే 1 కేజి బాంబినో సేమియా (లేదా) 1 కేజి చక్కెర (లేదా) 6 కోడి గుడ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొచ్చిన పలువురు పట్టణ ప్రజలకు మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గారి చేతుల మీదుగా చక్కెర, సేమియా ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి**

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నంద్యాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం తేదీ 16/05/2026 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ పారిశుధ్య మరియు ప్లాస్టిక్ రహిత కార్యక్రమంలో నంద్యాల పురపాలక సంఘం కమిషనర్ శేషన్న , మెప్మా పీడీ వెంకట దాస్, ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగాశనేశ్వరస్వామి జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ (చింతకుంట )ప్రజాజ్యోతి :మే=16** శనివారము శనిత్రయోదశి, అమావాస్య ఆళ్లగడ్డ దగ్గర చింతకుంట గ్రామం చెరువుగట్టు శనేశ్వర స్వామి జయంతి వేడుకలను తైలంతో అభిషేకము, హోమము విశేష పూలలంకరణ చేశారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు,ప్రసాద వితరణ చేశారు జై శ్రీరామ్.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



**కోవెలకుంట్ల:మే=16 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని అనాధ మృతదేహానికి, కోవెలకుంట్ల యస్ ఐ శ్రీ మల్లికార్జున్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు విక్కీ ఫౌండేషన్ తరపున అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో మాకు సహకరించిన మా మిత్రులకు, పంచాయతీ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. మనిషి బ్రతికు న్నప్పుడు సహాయం చేయడం ఎంత గొప్పదో, మరణించిన తర్వాత కూడా గౌరవప్రదంగా చివరి వీడ్కోలు ఇవ్వడం అంతే గొప్ప మానవత్వం.

## మే 20వ తేదిన దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్



**నంద్యాల:మే=16 ప్రజాజ్యోతి** ఆన్లైన్ ఫార్మసీల ధోరణికి నిరసనగా మే 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ కు ఎఐఓసిడి పిలుపునిచ్చింది.ఈ సమ్మెలో భాగంగా సుమారు 12.40 లక్షల దుకాణాలు మూతబడనున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా,ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం,భారీ డిస్కౌంట్లతో చిరు వ్యాపారుల పొట్ట కొట్టడాన్ని అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఆన్లైన్ అమ్మకాలను నియంత్రించాలని వారు డిమాండ్ చేస్తున్నారుబి.

## పివిసి పైపులు డ్రిప్ పరికరాలు ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు



**కంబదూరు, మే 16(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల పరిధిలోని ఐ పార్సపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు రైతు తోటలోని పివిసి పైపులు, డ్రిప్ పరికరాలను ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన ముత్యాలన్న, కగ్రెప్పలకు) సంబంధించిన తోటలో గత వారం రోజుల క్రితం డ్రిప్ పరికరాలు, గేటు వాల్వ్‌లను కొందరు దుండగులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే బాధితులు వాటిని మరమ్మత్తు చేయించుకుని తిరిగి వినియోగంలోకి తీసుకురాగా, శుక్రవారం రాత్రి మరలా గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా పివిసి పైపులు, డ్రిప్ పరికరాలను ధ్వంసం చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 10 వేల రూపాయల విలువ చేసే పరికరాలు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. గతంలో గ్రామంలో ఇటువంటి ఘటనలు ఎన్నడూ జరగలేదని, రైతులను లక్ష్యంగా చేసుకుని దుండగులు వ్యవహరిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనపై కంబదూరు ఎస్సై లోకేష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని బాధితులు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తాం: ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం మే 16 (ప్రజా జ్యోతి):** ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తామని ఎంపీడీవో పుల్లయ్య, తాసిల్దార్ అబ్దుల్ వాహబ్, హెచ్చ రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వైస్ చైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ ఖాసీంవలి పాల్గొని శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పలు షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియో గంపై మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణా నికి తీవ్ర నష్టం జరుగుతుం దని, ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుంద ని తెలిపారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిం చొద్దని కోరారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టి ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని సూచించార కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు ఉపశమనం: గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో 20 రోజులుగా**

**మజ్జిగ పంపిణీ ప్రజలకు అండగా జనసేన**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు ( ప్రజా జ్యోతి)** ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు , స్ఫూర్తితో గొల్లప్రోలు పట్టణంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కార్యాలయం వద్ద సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం కూడా విజయవంతంగా కొనసాగింది. ఎండ తీవ్రతకు అల్లాడుతున్న బాట సారులు, వాహనా దారులను ఆపి జన జన సైనికులు స్వయంగా మజ్జిగ అందిస్తూ దాహతిని తీరుస్తున్నారు. దాహార్తిని తీరుస్తూ జనసైనికులు చేస్తున్న ఈ కృషి పై స్థానికులు , వాహనాదారులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆశయాల బాటలో ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తమలక్ష్మని గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ,బలిరెడ్డి గంగబాబు,గొల్లపల్లి చిన్న బాబి,బస్నా చిట్టిబాబు,బలిరెడ్డి నాని బాబు ,వినకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణి,మొగలి రాజా, గండే కిరణ్,అరిపి శ్రీను, పీకేటి సుబ్రహ్మణ్యం , దండు వీరబాబు , అక్కిరెడ్డి శ్రీనివాస్, కరెడ్ల సత్తిబాబు, బసా కంబవ్, తలారి కామరాజు, బసా రాజా. జన సైనికులు, వీర మహిళలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ





**మాదకద్రవ్యాల నియంత్రణకు మరియు ప్రజల భద్రత, రక్షణ ధ్యేయం....**

**అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమాన....**

**నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా... చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు....**

**నంద్యాల:మే=16 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రత వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా మరియు మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ గారి ఆదేశాలమేరకు జిల్లా లోని అన్నీ సబ్ డివిజన్ పోలీసు అధికారుల సూచనలతో నేటి ఉదయం తెల్లవారుజామున నంద్యాల పట్టణం 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని విశ్వనగర్ , ఆత్మకూర్ సబ్ డివిజన్ లోని ముచ్చుమర్రి,కొత్తపల్లి, బ్రాహ్మణకొట్కూరు , ఆళ్లగడ్డ టౌన్ పోలీసు స్టేషన్ , డోన్ సబ్ డివిజన్ పరిదిలోని ఎన్ .రాచర్ల మొదలగు పోలీసు స్టేషన్ ల పరిధిలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో భాగంగా అక్రమమధ్యం,సరైన దృవపత్రాలు లేని వాహనాలు స్వాదినం చేసుకొని జరిమాన విదించడం జరిగింది.మరియు అనుమానాస్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక మాదకద్రవ్యాలు రవాణా మరియు విక్రయం, వినియోగించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలియజేయడం జరిగింది. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాల,సిసీ కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అత్యవసరపరిస్థిలలో 100,112 టోల్ ఫ్రీ నెంబర్ లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు. జిల్లా పోలీసు కార్యాలయం,నంద్యాల జిల్లా.

# చిన్నదోమలు-పెను ప్రమాదం!..







**దోమతెర కట్టండి-రక్షణ పొందండి!..**

**జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమంలో!..**

**మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**

**వి.ఆర్.పురం,మే16(ప్రజాజ్యోతిప్రతినిధి)** చిన్నదోమలు పెను ప్రమాదంలోకి నెట్టేస్తాయి.దోమతెరలను,ఉపయోగించుకొని డెంగ్యూని, నివారిద్దామని రేఖపల్లి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, పిలుపునిచ్చారు. శనివారం, డాక్టర్ నీలుఫర్, నేతృత్వంలో, పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం (నేషనల్ డెంగ్యూ డే )రేఖపల్లి,పి.హెచ్.సి, నుండి రేఖపల్లి జంక్షన్ వరకు డెంగ్యూ ర్యాలీ నిర్వహించడం జరిగింది ర్యాలీలో భాగంగా,చిన్న దోమలు -పెనుప్రమాదం,దోమతెర కట్టు- దోమని పట్టు,వేపాకు పొగ -దోమలకు సెగ, డెంగ్యూ నివారణ -మనందరి భాద్యత,నీటి నిల్వలు,దోమలకు పుట్టినిల్లని చెప్పుకుంటూ మానవహారం,నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ,ప్రతీ గ్రామంలో, సచివాల యంపరిధిలో మురికిగుంటలు పుడ్చాలి నీరు నిల్వలు లేకుండా చూడాలని కోరారు.అలాగే వేస్ట్ వస్తువులు గ్లాస్ లు, కొబ్బరి బొండాలు,టైర్లు ను కాల్చివేయాలని సూచించారు. కూలర్లు,పుల కుండీల్లో నీరునిల్వ లేకుండా చూడాలని,విజ్ఞప్తి చేశారు.పంచాయతీ సిబ్బందితో ఏంటి లార్వా ఆపరేషన్ (ఏ.ఎల్.ఓ)చేయించాలని,అందరు దోమ తెరలు కట్టుకోవాలని, దోమల నుండి రక్షణ పొందండని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో పాటించాలని, పేర్కొన్నారు. వర్షాకాలంలో, డెంగ్యూ,మలేరియా కేసులు పెరిగే అవకాశం వుంది, అందరూఅలెర్ట్ గా ఉండాలని, సూచించారు. అలాగే హాస్పిటల్ నందు సా.సా, ప్రోగ్రాం కూడా చేయటంజరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్. యు. ఓ,సమ్మయ్య,ఏ.ఎన్. ఎం,చంద్రమ్మ,లు మంగ, అనూష, హెచ్, ఏ, లు శ్రీనివాస్,రత్తయ్య, సత్యనారాయణ, సతీష్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం, సీఎం,ల సూచనలతో ఇంధన పొదుపులో భాగస్వామ్యులైన ఎమ్మెల్యే సురేంద్రబాబు.






**కళ్యాణదుర్గం మే 16(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** దేశ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఇందనం పొదుపు చర్యలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తాను కూడా ఇందన పొదుపులో భాగస్వామి అయ్యానని తెలిపారు. ఇందులో భాగంగా తన వాహన శ్రేణిని పక్కనపెట్టి, నేడు స్వగృహం బృందావనం నుంచి వ్యక్తిగత కార్యాలయానికి ఎలక్ట్రిక్ స్కూటీపై ప్రయాణించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి చిన్నచిన్న మార్పులే పెద్ద ఫలితాలు ఇస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలు వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబ ఆర్థిక భారం కూడా తగ్గుతుందని చెప్పారు.

## ధాన్యం తూకం వ్యత్యాసాల పై 4 కేసులు నమోదు

**లీగల్ మెట్రాలజీ జోనల్**

**డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్ రావు**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు. (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు, వే బ్రిడ్జి కాటలో తేడాలు,ధాన్యం తూకాలలో వ్యత్యాసాలపై నాలుగు కేసులు నమోదు చేసినట్లు కాకినాడ జోనల్ లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఎన్.జనార్దన్ రావు తెలిపారు.శనివారం ఆయన గొల్లప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం తూకంలో వ్యత్యాసాలపై పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గొల్లప్రోలు, పిఠాపురం మండలాలలోని14 రైస్ మిల్లులలోని వేబ్రిడ్జిలను రెండు రోజుల పాటు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఒక రైస్ మిల్లులోని వే బ్రిడ్జి కాటా తనిఖీలో తూకంలో వ్యత్యాసం ఉండడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులను మోసగించే విధంగా ధాన్యం అధికంగా తూకం తూస్తున్న కమీషన్ దార్ల పై 2 కేసులు, నిబంధనలకు విరుద్ధంగా ముద్ర లేని కాటా వినియోగిస్తున్న వారిపై మరో కేసు నమోదు చేసినట్లు వివరించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోనెసంచి,మిషన్ కటింగ్ డస్ట్ బరువుతో కలిపి ధాన్యం బస్తా 76.2 కేజీలు మాత్రమే పట్టుబడి చేయాలన్నారు.76.2 కేజీల కంటే అధికంగా రైస్ మిల్లర్లు గాని కమీషన్ దారులు గాని పట్టుబడి పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.రైతుల నుండి ధాన్యం అధికంగా పట్టుబడి పట్టి తీసుకున్నట్లు గుర్తించినా,అధికంగా ఇవ్వమని బలవంతం చేసినా లీగల్ మెట్రాలజీ శాఖ టోల్ ఫ్రీ నెంబర్1967,1100కు గాని లేదా 9398159015 కు గాని ఫిర్యాదు చేయవచ్చు నని జోనల్ డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్ రావు తెలిపారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ కంట్రోలర్ సయ్యద్ సయ్యద్ తో పాటు ఇన్స్ పెక్టర్ నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరిదేవిపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వైస్ ఎంపీపీ**

**దొంతు మంగేశ్వరరావుసానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్**



**ఎటపాక, మే 16 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి తక్షణ నిధులు మంజూరు చేయాలని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌ను కోరారు. శనివారం చింతూరు మండలం గొందిగూడెం కార్యక్రమంలో చింతూరు ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్‌తో కలిసి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామంలోని ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గన్నేరుకొయ్యపాడు ఎస్సీ బాలుర హాస్టల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మూడు అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇదే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పిహెచ్సీ మరియు జడ్పీ హైస్కూల్‌కు ప్రత్యేక రక్షిత మంచినీటి పథకం మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుత బడ్జెట్‌లోనే నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎటపాక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, గౌరిదేవిపేట మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూను అంతం చేయండి.

**గోపవరం వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (ప్రజా జ్యోతి)** దోమలను నివారించి డెంగ్యూను అంతం చేయాలని, గోపవరం వైద్య అధికారి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గోపవరంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా, గోపవరం పీహెచ్సీ వైద్య సిబ్బంది బ్యానర్లు చేతపట్టి ,దోమ పుట్టకూడదు, కుట్టకూడదు ,పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, లార్వాదశలోనే దోమలను అంతం చేయాలని అంటూ, నినాదాలు చేస్తూ, పలు వీధులలో ర్యాలీ, వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ అను దోమ వలన ఈ వ్యాధి వస్తుందన్నారు .ఈ వ్యాధి ప్రాణాంతకరం కావచ్చు అన్నారు .దోమ కాటుకు దూరంగా ఉంటేనే డెంగ్యూ జ్వరం రాదన్నారు. సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించి, ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి లార్వా ఉన్న నీటిని పడవేస్తున్నామన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ,వారికి శుభ్రత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్యం 104 ,విలేజ్ హెల్త్ క్లినిక్, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి, మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రమాదం జరిగిన చోటికి తక్షణమే 108 సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, ఎన్ ఎం డి గౌస్ ,హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారెడ్డి, జనార్దన్ రావు, మహమ్మద్ ఖాసిం ,సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది ,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బిషప్. విజయబాబుకు ఎమ్మెల్యే పితాని పరామర్శ



**పోడూరు, (ప్రజా జ్యోతి),- మే -16 :** ఆచంట నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు బిషప్.చికిలే విజయబాబు తండ్రి చికిలే పౌలురాజు వృద్ధాప్యంతో కొద్దికాలం క్రితం స్వర్గస్తులైన కారణమున మాజీ మంత్రివర్యులు, శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్. పోలిట్ బ్యూరో సభ్యులు. ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ శనివారం పరామర్శించారు. గుమ్మలూరు గ్రామం చిన్న పేటలో గల విజయబాబు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి పౌలు రాజు చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ఆచంట మాజీ సొసైటీ అధ్యక్షులు దొంగ సూర్య ప్రసాద్. మాజీ సర్పంచ్ కుక్కల దుర్గారావు. ప్రస్తుత గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీ గెద్దాడ సత్యనారాయణ గారు. తానేటి విజయ్ కుమార్ రాజేష్. యెల్లమెల్లి ప్రమోద్ జోషి. చికిలే రత్నంరాజు తదితరులు ఉన్నారు.

# పోలవరం నిర్వాసితులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎడవల్లి భాస్కర్ రావు

## కాటన్ దొర జయంతి వేళ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడం ఆనందదాయకం
## 'వన్ టైం సెటిల్మెంట్' నిర్ణయంతో నిర్వాసిత కుటుంబాల్లో హర్షం
## ఏజెన్సీ అభివృద్ధిపై కూనవరం టీడీపీ అధ్యక్షుడు ప్రత్యేక కృతజ్ఞతలు









**కూనవరం, మే 16 (ప్రజాజ్యోతి)** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరియు నిర్వాసితుల సంక్షేమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న నిబద్ధత అమోఘమని కూనవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్ రావు కొనియాడారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన పోలవరం నిర్వాసితుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ..మహానుభావుడు కాటన్ దొర జయంతి రోజున పోలవరం నిర్వాసితులకు రూ.306.61 కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులు అందించి, ఇళ్ల తాళాలు అప్పగించడం అత్యంత ఆనందదాయకమన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్రాంతి, దీపావళి, ఉగాది వంటి పండుగ దినాల్లో నిర్వాసితులకు నిధులు అందిస్తూ అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 29,936 మంది నిర్వాసితులకు సుమారు రూ.2,250 కోట్ల పరిహారం చెల్లించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు."పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పరిహారాన్ని అదనంగా పెంచుతూ ముఖ్యమంత్రి 'వన్ టైం సెటిల్మెంట్' కు శ్రీకారం చుట్టారు. ఈ నిర్ణయంతో నిర్వాసితులంతా ఎంతో ఆనందంగా ఉన్నారు" అని భాస్కర్ రావు పేర్కొన్నారు.ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న సీఎం గిరిజన ప్రాంతాల ప్రగతికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను భాస్కర్ రావు ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించారు.పోలవరం జిల్లా ఏర్పాటు 2022లో ఇచ్చిన హామీ ప్రకారం 12 మండలాలను కలుపుతూ ప్రత్యేకంగా 'పోలవరం జిల్లా'ను ఏర్పాటు చేసి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు. వైద్య సదుపాయాలు చింతూరు ప్రభుత్వాసుపత్రిలో పేద గిరిజనుల కోసం 100 బెడ్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం. రహదారుల అభివృద్ధికి ఏజెన్సీ పరిధిలో దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులతో పాటు, నూతన రహదారుల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. నిర్వాసితుల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఏజెన్సీ ప్రజల తరఫున ఎడవల్లి భాస్కర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ దొర గారి జయంతి సందర్భంగా

నంద్యాల:మే=16 ప్రజాజ్యోతి

**నీటివనరులె జాతి సిరులని**
**జనుల కొఅకే మనిన**
**కారణజన్ముడవు నీవు**
**ఇది నీవు పెట్టిన దీపమే**

**నిత్యగోదావరీ స్నాన**
**పుణ్య దోయా మహామతిః**
**స్మరామ్యాంగ్లదేశీయం**
**కాటనుం, తం భగీరథం.....**

నాడు భగీరథుడు ఆకాశ గంగను భువికి తెస్తే.. నేడు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి తల్లిని మళ్ళించి కోట్లాది!ఎకరాల భూములను సస్యశ్యామలం చేశారు. నాడు తపస్సుతో గంగమ్మ దిగివస్తే.. ఈయన తన మేధస్సుతో,అంకితభావతో ఎండిపోయిన భూములకు ప్రాణం పోశారు.అందుకే ఆయన కేవలం ఒక ఇంజనీర్ మాత్రమే కాదు... గోదావరి జిల్లాల పాలిట సాక్షాత్తు ఆ దేవుడు పంపిన మహా మహర్షి. ఎడారిని నందనవనంగా మార్చిన సవ్యసాచి. కరువుతో అల్లాడుతున్న గోదావరి తీరాన్ని అన్నపూర్ణగా మార్చిన ఘనత ఆయనది. అతివృష్టి, అనావృష్టితో అతలాకుతలమవుతున్న గోదావరి ప్రాంతాన్ని ధాన్యాగారంగా మార్చాడు.. లక్షలాది ఎకరాలకు సాగునీరు.. వందలాది గ్రామాలకు తాగునీరు అందించి గోదావరి వాసుల మదిలో అజరామరంగా నిలిచిపోయాడు.. ఆయన చేతికర్రతో గీసిన గీతలు డెల్టా కాలువలయ్యాయి.. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతాలు పచ్చటి తివాచీలుగా మారాయి.. ధవళేశ్వరం ఆనకట్టతో గోదావరిజిల్లాలకు పునరుజ్జీవనం ప్రసాదించి ఆరాధ్య దైవంగా మారాడు..అపర భగీరథుడిగా చరితలో నిలిచాడు సర్ ఆర్థర్ కాటన్. 'కాటన్ దొర' అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 – జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. సర్ ఆర్థర్ కాటన్ 18 ఏళ్ల వయసులో భారతదేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగంలో చేరారు. అప్పటి బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ఈయనను దక్షిణ ప్రాంత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమించింది. ఆయన నిరంతరం ప్రజల సంక్షేమం, సేవ కోసమే పరితపించేవారు. 18వ శతాబ్దంలో పవిత్ర జీవనదికి ఇరువైపుల ఉన్న ఉభయగోదావరి జిల్లాలు అతివృష్టి , వరద ముంపు, అనావృష్టి , కరువుకాటకాలతో విలవిలలాడాయి. 1833లో అనావృష్టి వల్ల కలిగిన కరువుతో రెడు లక్షల ప్రజలు తుడిచుపెట్టుకు పోయారు. అలాగే 1839లో ఉప్పెన, కరువు మరింతమందిని పొట్టనపెట్టుకొంది. దీంతో గోదావరి నది నీటికి అడ్డుకట్ట కట్ట వేయాలని కాటన్ అనుకున్నారు. తన ఆలోచనలను నిజం చేస్తూ జలాశయం నిర్మించారు. సముద్ర మట్టానికి 1600 అడుగుల ఎత్తున నిర్మించాలని ప్రతిపాదించిన జలాశయాన్ని, కొన్ని నదుల అనుసంధానాన్ని బ్రిటీష్ ప్రభుత్వం అనుమతించలేదు. దాన్ని ప్రభుత్వం వ్యతిరేకించడానికి కారణం...వాటివలన కలిగే ఇబ్బందులు కాదు. పెట్టుబడి ఎంత?.. వచ్చే రాబడి, కట్టాల్సిన వడ్డీ ఎంత?.. అంటూ లెక్కలు వేయటం. బ్రిటీష్ ప్రభుత్వ వాదనను కాటన్ వ్యతిరేకించారు. పాలితుల సుఖాలు, ప్రాణాలు కరువుతో ముడిపడి ఉన్నాయని, పాలకులు ధర్మంగా, బాధ్యతగా కరువు నివారణ పనులు చేపట్టాలని పోరాటం జరిపారు. ఫలితంగా గోదావరిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట రూపొందింది. 1847 – 52 మధ్య కాలంలో గోదావరిపై తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ఆనకట్టను పూర్తిచేశారు. దీంతో క్షామపీడితమైన గోదావరి డెల్టా సస్యశ్యామలమై కలకలలాడింది. తగ్గిపోతున్న జనసంఖ్య మూడు రెట్లు పెరిగింది. ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి వచ్చింది. ఈ మహత్కర్యాన్ని ఆయన కేవలం అయిదేళ్లలో పూర్తి చేయడం గమనార్హం. కాటన్ దొర గోదావరిపై నిర్మించిన ఆనకట్ట, ఉభయగోదావరి జిల్లాలలోని రైతుల ఆర్థిక, జీవనగతులను మార్చేసింది. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణహితగా మార్చిన భగీరథుడుగా కాటన్ దొర ఈ రెండు జిల్లాల ప్రజలగుండెల్లో నిలచిపోయాడు.



**పండితుల సంకల్పం:**

ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణానంతరము, పండితులు గోదావరిలో స్నానమాచరించి, ఇలా సంకల్పం చెప్పుకునేవారు.
నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహమతిః
స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం
(మాకు గోదావరి నదీ స్నాన పుణ్యాన్ని కలిగించిన అపర భగీరథుడు, ఆంగ్ల దేశీయుడైన కాటన్ దొరగారిని ప్రతినిత్యం స్మరించి తరిస్తున్నాము. అని ఈ శ్లోకానికి తాత్పర్యం)

**కాటన్ విగ్రహాలు:**

ఉభయ గోదావరి జిల్లాలలోని చాలా గ్రామాల్లో ఇతరదేశ నాయకుల విగ్రహాలున్నా, లేకపోయినా తప్పనిసరిగా కన్పించే విగ్రహం గుర్రం మీద స్వారీచేస్తున్న చకాటన్ దొర. బ్రిటీషు వారు మనదేశాన్ని వదిలిపెట్టి పోయినా.. ధవళేశ్వరం బ్యారేజి నిర్మించి 150 ఏళ్లు గడిచినా గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ దొర ఇంకా చిరంజీవిగా ఉన్నారంటే ఆ కృషి ఎలాంటిదో అర్థమవుతోంది.

**దేవుడితో సమానంగా కొలుస్తారు...**

సర్ ఆర్థర్ కాటన్‌ని గోదావరి వాసులు ఎంతగా అభిమానిస్తారన్నదానికి 2009లో భారత పర్యటనకు వచ్చిన ఆయన మునిమనవడి పట్ల ఇక్కడివారు చూపిన ఆదరణ నిదర్శనంగా నిలిచింది. రాబర్ట్ సి కాటన్ రాక సందర్భంగా రాజమహేంద్రవరంలో భారీ సభ కూడా నిర్వహించి ఆయనకు సన్మానం ఏర్పాటు చేయడం ద్వారా కాటన్ మీద ఉన్న తమ అభిమానాన్ని ఆయన కుటుంబ సభ్యుడిగా వారసుడి మీద చాటుకున్నారు. "మా ప్రాంతం ఇంత పచ్చదనంతో ఉండడానికి ఆయనే కారణం. అందుకే ఆయన్ను మా కడుపు నింపిన మహనీయుడిగా కొలుస్తాం. దేవుడితో సమానంగా భావిస్తాం. మా ఇళ్లలో దేవుడి ఫోటోలతో సమానంగా కాటన్ ఫోటో ఉంటుంది. ఊరూరా విగ్రహాలు ఉంటాయి. ఏటా ఆయన జయంతి, వర్ధంతి జరుపుతాం. నిత్యం ఆయన్ని తలచుకున్న తర్వాత ఏ కార్యక్రమం అయినా చేపడతాం. మా తాతముత్తాతల నుంచి ఇది వారసత్వంగా వస్తోంది. గోదావరి నీటికి అడ్డుకట్ట వేసి, పంటలు పండించుకునే అవకాశం కల్పించినందుకు ఆయన రుణపడి ఉంటాం" అని అక్కడి ప్రజలు అంటారు." కడియం నర్సరీలకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందంటే ఆయనే కారణం... కాటన్ బ్యారేజ్ దిగువన కడియం సమీపంలో విస్తరించిన వేల ఎకరాల నర్సరీలు అంతర్జాతీయ కీర్తిని గడించాయి. ప్రపంచమంతటికీ మొక్కలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాయి. 1910 ప్రాంతంలో కడియంలో మొక్కల పెంపకం మొదలుకావడం ఆ తర్వాత అది వేగంగా విస్తరించడంతో ప్రస్తుతం సమీపంలోని మూడు నాలుగు మండలాల్లో నర్సరీ రంగం ప్రధానంగా మారింది. అప్పట్లో పంటలు పండించడానికే నీరు లేక వర్షాధారంగా ఉన్న నేల ఇది. ఇప్పుడు విస్తారంగా వివిధ వెరైటీల మొక్కలు పండించే స్థాయికి చేరింది. అందుకే కడియం నర్సరీలో కీర్తిలో కాటన్‌దే ముఖ్యపాత్ర, తొలి తెలుగు ఇంజనీర్, కాటన్‌కు చేదోడు వాదోడుగా ఉన్న "వీణెం వీరన్న". గోదావరి ఆనకట్ట నిర్మాణంలో సర్అర్థర్ కాటన్‌కు చేదోడు వాదోడుగా ఉండి పదివేల మంది కూలీలను సమీకరించి వారికి, పనిలో శిక్షణనిచ్చి సక్రమంగా వేతనాలిస్తూ ఆదివారం జీతంతో కూడిన సెలవునిచ్చి పనిచేయించినదెవరు అంటే వీణెం వీరన్న పేరే చెప్పాలి.గోదావరి జిల్లాలను. 'అన్నపూర్ణలా మార్చే క్రతువులో కాటన్ దొరకు వెన్నెముకగా నిలిచిన ఇంజనీరు. 1844లో గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్థర్ కాటన్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కాటన్‌కు సహాయకుడిగా వీరన్న కొత్త జీవితాన్ని ప్రారంభించారు. కాటన్ నివాస వ్యవహారాలు, నౌకర్లు, ఆరోగ్య, ఆహార విషయాల్లో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవడం లాంటివి వీరన్నే చూసుకున్నారు. 1847లో ఆనకట్ట నిర్మాణం మొదలయ్యే నాటికి వీరన్న వయసు 53 ఆనకట్ట నిర్మాణానికి పని చేయడానికి గోదావరి జిల్లాల నుంచి శ్రామికులు ముందుకు రాలేదు. ఆ పరిస్థితుల్లో వీరన్న ఒడిస్సా, బెంగాల్ రాష్ట్రాల నుంచి వందలాదిమందిని తీసుకువచ్చి మంచి వేతనంతో పని చేయించారు. పదివేల మందితో ఐదేళ్లపాటు సాగిన నిర్మాణంలో ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకుండా నిర్మాణం పూర్తి అయిందంటే అడుగడుగునా ఆయన ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో తెలుస్తుంది. నిర్మాణం జరుగుతున్న పుడు మధ్యలో కాటన్ దొర అనారోగ్యం కారణంగా లండన్, ఆస్ట్రేలియాలకు వెళ్లినప్పుడు ఆనకట్ట నిర్మాణానికి ఎటువంటి అంతరాయం కలగనివ్వకుండా సమర్థవంతంగా పనిచేయించారు వీరన్న.దీనికి ప్రతిఫలంగా బ్రిటిష్ వారు ఆనకట్టకు సమీపంలో ఉన్న మెర్నిపాడు గ్రామశిస్తును (ఆ రోజుల్లో రూ.500కు పైగా) వీరన్నకు శాశ్వతంగా దఖలుపరిచింది. అంతేకాదు ఆయనకు 'రాయబహుదూర్' బిరుదునిచ్చి సత్కరించింది. ఈ రోజు గోదావరి జిల్లాలు రాష్ట్రానికే అన్నం పెడుతున్నాయంటే, ఆ పునాది వేసింది కాటన్ దొర గారే.?"గోదావరి ప్రవహించినంత కాలం.. ఆ గట్టున పచ్చని పంటలు పండినంత కాలం.. ప్రతి రైతు గుండెలో కాటన్ మహాశయుడు చిరంజీవిగా కొలువై ఉంటారు."

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి స్వర్ణయుగం

- అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్
- సంక్షేమం ,అభివృద్దే లక్ష్యంగా కూటమి పాలన
- దిగ్విజయంగా జరిగిన యూనిట్ ఇంచార్జి ల శిక్షణా తరగతులు
- పాల్గొన్న ఎచ్చెర్ల ఒకటవ యూనిట్ ఇంచార్జి కంచరాన సూరన్న నాయుడు




**మంగళగిరి , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ,టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం లో అడుగు పెట్టిందని ఎచ్చెర్ల ఒకటవ యూనిట్ ఇంచార్జి కంచరాన సూరన్న నాయుడు అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యూనిట్ ఇంచార్జి ల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ శ్రేణులను బలోపేతం చేయడం ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంచరాన సూరన్న నాయుడు మాట్లాడుతూ సంక్షేమం , అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ నాయకత్వం దిశానిర్దేశం చేశారన్నారు. ఒక వైపు ఇచ్చిన మాటకు కట్టబడి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మరో వైపు రాష్ట్ర అభివృద్ధి దిశగా పోలవరం , రాజధాని నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్ని చేపడుతూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. యువనేత నారా లోకేష్ పార్టీని సాంకేతికతో మరింతగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తాం

ఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే షాపులను సీజ్ చేస్తామని మన్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎస్సై వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ జనరల్ స్టోర్ లో 230 కిలోల ప్లాస్టిక్ కవర్లను మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సుబ్రహ్మణ్యం పేపర్ ప్లేట్స్, సరస్వతి జనరల్ స్టోర్, కె ఆర్ బేకరీ మొదలకు షాపులలో తనిఖీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడు తూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణా నికి తీవ్ర నష్టం జరుగుతుం దని, ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుంద ని తెలిపారు. నిత్యం ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపాలిటీ తరఫున దాడులు చేస్తామని తెలిపారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిం చొద్దని కోరారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టి ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్యదర్శులు సుధాకర్, సురేష్, శివ పాల్గొన్నారు.

# బీజేపీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి గురురాజ్ దేశాయ్

**నాపై తప్పుడు ప్రచారం**
**చేసినందుకు వారిపై డెఫర్మేషన్ వేస్తాను**



**నందవరం మే 16(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని దేశాయ్ నెట్ వర్క్ కార్యాల యంలో నిర్వ హించిన మీడియా సమా వేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతి నిధి గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ,గత కొన్ని రోజులుగా తనపై మరియు భారతీయ జనతా పార్టీపై కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియా మరియు వాట్సాప్ గ్రూపులలో తన ఫోటోలను మార్ఫింగ్ చేసి పోలీసులు తనను అరెస్ట్ చేశారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా కైరవాడికి చెందిన వీరేష్, సోషల్ మీడియా కన్వీనర్ సురేంద్ర రెడ్డి (రాయచోటి రామకృష్ణా రెడ్డి కుమారుడు)తో పాటు మరికొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాపై తప్పుడు ప్రచారం చేసినందుకు వారిపై క్రిమినల్ కేసులు వేస్తానని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే తాము చాలా సంవత్సరాలుగా కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 145 గ్రామాల్లో కోట్ల రూపాయల వ్యయంతో కేబుల్ నెట్‌వర్క్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ చానల్స్‌కు సంబంధించి 2019 ఫిబ్రవరి నుండి 2024 జూలై వరకు రావాల్సిన 15 శాతం ఇన్సెంటివ్స్ రూపంలో సుమారు 18 లక్షలు తమకు ఇంకా అందలేదని వెల్లడించారు. తాము చెల్లించాల్సిన బకాయి మొత్తం 14 లక్షలు మాత్రమేనని, తమకు రావాల్సిన ఇన్సెంటివ్‌లను సర్దుబాటు చేస్తే వెంటనే బకాయిలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీనికి సంబంధించిన ఈమెయిల్ రికార్డులను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ వివరణ ఇచ్చారు. ఇది పూర్తిగా వ్యాపార లావాదేవీలకు సంబంధించిన అంశమే తప్ప ఇందులో ఎలాంటి అవినీతి లేదని ఆయన స్పష్టం చేశారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గం

**పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను**
**వెంటనే తగ్గించాలి - సిపిఎం డిమాండ్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సైకిల్ మోటార్ కు తాడు కట్టి ప్రధాన రహదారు పైన లాక్కుని వెళ్లి నిరసన తెలపడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి, చాంద్ భాషా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ఫలితాలు వచ్చిన వెంటనే పెట్రోలు డీజిల్ పై మూడు రూపాయలు ధరలు పెంచి ప్రజలపై భారాలు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని ఇందులో భాగంగానే అనేక సార్లు దఫాలుగా పెట్రోలు, డీజలు ధరలు పెంచి ప్రజలపై భారాలు వేయడాన్ని ప్రజల నడ్డి విరిస్తుందని అన్నారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని తీవ్రంగా ఆరోపించారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్ శక్తులకు వరాలుగా పని చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల గమనించినట్లయితే రాష్ట్రాల ఎన్నికలు జరిగిన వెంటనే విపరీతంగా ధరలు పెంచి ప్రజలపై భారాలు వేస్తున్నదని తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికలు ముందు ధరలు పెంచితే ఓట్లు పడవని అనేక మాయ మాటలు చెప్పి, ప్రజలపై భారాలు వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన వెంటనే విపరీతంగా పెట్రోలు, డీజిల్ గ్యాస్,నిత్యావసర సరుకులు ధరలు పెంచుతున్నారని విమర్శించారు. ప్రజల సెంటిమెంటును ఉపయోగించి ఆ తరుణంలో ధరలు పెంచడం చాలా ఘోరమని తెలిపారు. నీట్ పరీక్షలు పత్రాలను లీకులు, చేయించి ఏమి తెలియనట్టు ఉన్నారు,నీట్ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా ఉందన్నారు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, భారత ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం, కార్పొరేట్ శక్తులకు కార్పొరేటర్లకు అప్పనంగా ధారాధత్వం చేయడం జరుగుతుందని అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు, కర్షకులు , మేధావులు ,అభ్యుదయవాదులు కళాకారులు, ప్రజలందరూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైనదని తెలిపారు. కనుక ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కార్యదర్శి జి, నాగార్జున అట్లూరు మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి ఇ, రమణయ్య ,ఆవాజ్ కార్యదర్శి అన్వర్ భాష ,బాబయ్య ,ఎన్ పి ఆర్ డి సంఘం నాయకులు మూర ప్రసాద్ ,వెంకటపతి ,సిపిఎం నాయకులు గంప సుబ్బరాయుడు ,గోరే సాహెబ్ , మస్తాన్ ,గోవర్ధన్ , చిన్నయ్య ,ఫాతిమా ,మాధవి ,ఓబులమ్మ ,అరుణ ,చంద్రకళ ,సులోచన ,సుబ్బమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# అరణ్య శ్రీ కార్యక్రమానికి శ్రీకారం








**అటవీ ఆధారిత సమృద్ధితో గిరిజన మహిళలకు ఆర్థిక సాధికారత లక్ష్యం**
**పోలవరం జిల్లాకలెక్టర్ కె దినేష్ కుమార్**

**చింతూరు మే 16 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా, చింతూరు మండలం గొంది గూడెం గ్రామంలో "అరణ్య శ్రీ -- అటవీ ఆధారిత సమృద్ధి" పేరుతో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా వెదురు సేకరణ,స్థిరమైన జీవనోపాధి, అటవీ ఆధారిత ఆర్థిక సాధికారత లక్ష్యంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో కొమ్ము ధరించి గిరిజన సాంప్రదాయ నృత్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు పోలవరం జిల్లాలో "అరణ్య శ్రీ" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అటవీ ఉత్పత్తుల సాగులో సృజనాత్మక విధానాలను ప్రవేశపెట్టి గిరిజనులకు మెరుగైన ఆర్థిక లాభాలు చేకూర్చే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ముఖ్యంగా వెదురు సాగును స్థిరమైన, ఆర్థికపరంగా ప్రయోజనకరమైన పర్యావరణానికి హాని కలగకుండా ఉండే విధంగా నిర్వహించే వెదురు సాగు పద్ధతులను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విధంగా సాగు చేసిన ఉత్పత్తులను పరిసర గ్రామాల ప్రజలకు స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా జీవనోపాధి కార్యక్రమాల రూపంలో వినియోగించ నున్నట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలోని రెండు అటవీ ప్రాంతాల పరిధిలో 15 గ్రామాల్లో "అరణ్య శ్రీ" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కలెక్టర్ దినేశ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో సుమారు లక్ష వెదురు మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా లభించే ఆదాయంలో 50 శాతం లాభాన్ని ఆయా గ్రామాల స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేయనున్నట్లు తెలిపారు. తొలి దశలో 15 గ్రామాల్లో ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమాన్ని త్వరలోనే జిల్లాలోని మరిన్ని గ్రామాలకు విస్తరించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఈ పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసి భవిష్యత్‌లో మరింత విస్తృత స్థాయిలో కొనసాగించనున్నట్లు కలెక్టర్ కె.దినేష్ కుమార్ వెల్లడించారు.వెదురు ఆధారిత ఉత్పత్తుల తయారీలో మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వెదురుతో గృహ ఉపకరణాలు,అలంకరణ వస్తువులు, బుట్టలు, కుర్చీలు,ఇతర హస్తకళ ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్కు చేసే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఈ అరణ్యశ్రీ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు స్వయం ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో లభించే వెదురును ఉపయోగించి వివిధ రకాలైన ఉత్పత్తులు తయారుచేసి మంచి ఆదాయం పొందవచ్చు అని మహిళలను కోరారు. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చింతూరు ఐటీడీఏ పరిధిలో అరణ్య శ్రీ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఉపాధి,అదనపు ఆదాయం వెదురుద్వారా మలుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ప్రతి మహిళ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. వెదురు ద్వారా వివిధ రకాలైన ఉత్పత్తుల తయారీకి మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, ఓ ఎస్ డి పంకాజ్ మీనా, డీఎఫ్ఓ శివకుమార్ గంగల్ అరణ్య శ్రీ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి ముఖ్య అతిథులు ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ముఖ్య అతిథులకు గొందిగూడెం గ్రామస్తులు గిరిజన నృత్యాలతో ఘనసాగతం పలికి హారతులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ముఖ్య అతిథులు వివిధ రకాలైన మొక్కలను నాటి పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. దాసరి రత్నాకర్ రావు, తాసిల్దార్ హుస్సేన్, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు,డి ఎల్ పి ఓ నరసింగరావు, అటవీ శాఖ అధికారులు, ఐటిడిఏ ప్రతినిధులు, గ్రామ పెద్దలు,స్వయం సహాయక సంఘాల మహిళలు,గిరిజన రైతులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గిరిజనులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. -

# స్వచ్ఛపదం తో ఆరోగ్యవంతమైన గ్రామాలు





- ప్రతీ ఒక్కరూ స్వచ్ఛపదం కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి
- పరిశుభ్రమైన గ్రామాలుగా ప్రతీ గ్రామాన్ని తీర్చిదిద్దాలి
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :రాష్ట్రంలోని ప్రతీ ఒక్క గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛపదం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవరావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ ఎస్.డబల్యూ.పి.సి షెడ్డు వద్ద స్వచ్ఛపదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ఉద్దేశ్యాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఎంటర్ ప్రీనియర్ షిప్ కు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇంటి వద్దనే ప్రతీ ఒక్కరూ పొడి చెత్తను వేరు చేసి నిల్వ చేయాలని ,చెత్త సేకరించేందుకు వచ్చే స్వచ్ఛ రథం కు అప్పగించాలన్నారు. స్వచ్ఛ రథం ద్వారా సేకరించిన పొడి చెత్తను స్వచ్ఛరథం ఆ గ్రామ పంచాయతీలో పర్యటించిన రోజున గ్రీన్ అంబాసిడర్ లు సేకరించి సంబంధిత ఎస్ డబుల్యూ. పి.సి లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,అనకాపల్లి శ్రీనివాస రావు, మహిళా పోలీస్ మడ్డి లావణ్య , రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం




బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 16 (ప్రజా జ్యోతి) కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎన్.ఒబాయ పల్లె సచివాలయం పరిధిలో ఎన్.అనంతపురం గ్రామంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం వైద్యాధికారి డాక్టర్ పి ఓబులేసు గారి ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సు, నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పి ఓబులేసు మాట్లాడుతూ ఈ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ అను దోమ వలన డెంగ్యూ జ్వరం వస్తుందని ఈ జ్వరం ఒకప్పుడు ప్రాణాంతకంగా మారవచ్చునని అక్కడి గ్రామ ప్రజలకు వివరించి చెప్పడం జరిగినది ఈ డెంగ్యూ జ్వరం బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం మీయొక్క ఇండ్లలోని నీటినంత పారద్రోసి మరల నీరు పట్టుకోవడం వల్ల ఈ దోమలు నీటిలో గుడ్లు పెట్టకుండా అవి లార్వాగా మారకుండా ఆ లార్వా దోమలుగా అభివృద్ధి చెందకుండా ఉంటాయని కనుక గ్రామ ప్రజలంతా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే తప్పకుండా పాటించాలని ఇలా చేయడం వల్ల మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, బోద కాలు, మెదడు వాపు వ్యాధి,వైరల్ ఫీవర్స్ లాంటివి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చునని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉండాలని మీ ఇంటి చుట్టూ ప్రక్కల మరియు మీ పరిసరాల చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జయప్రకాష్ , ఎ ఎన్ యం ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్త జయమ్మ, అంగన్వాడీ కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామి వైభవంగా శనివారం పూజలు.......




**చాగలమర్రి , మే16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు.పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు.ప్రతి శనివారం దాదాపుగా 500 మంది నుంచి 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు.పూజకు ఉభయదారులుగా సుబ్బరాయుడు నాయక్ ధర్మపతి బాలమ్మ బాయ్ , హనుమా నాయక్ ధర్మపత్ని పార్వతి బాయ్ , చరణ్ నాయక్ , అంజలి బాయ్ పాల్గొన్నారు.అన్నదాన దాతలుగా సుబ్బరాయుడు నాయక్ ధర్మపతి బాలమ్మ బాయ్ , హనుమా నాయక్ ధర్మపత్ని పార్వతి బాయ్ , చరణ్ నాయక్ , అంజలి బాయ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడు విజయవంతం చేద్దాం

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం లో నిర్వహించే మినీ మహానాడు ను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ మహానాడు మన గుంతకల్లు నియోజకవర్గం లో 18,19,20 ఈ మూడు తేదీలలో ఏదో ఒక తేదీన ప్రకటించి మినీ మహానాడు అంగరంగ వైభవంగా నిర్వహించాలని గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న ప్రతి పల్లె, పట్టణాలలో వార్డులలో ఉండే తెలుగుదేశం కుటుంబ సభ్యులు నాయకు లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో హాజరై మినీ మహానాడు ను విజయ వంతం చేయాలని సూచించ డం జరిగినది. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఏడుగురాళ్ల పల్లిలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**పాల్గొన్న వైద్య సిబ్బంది**



చింతూరు మే 16 ప్రజాజ్యోతి చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి వైద్య ఆరోగ్య సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీ ఏడుగురాళ్ల పల్లి పీహెచ్సీ సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ గిరిజా కుమారి హెల్త్ అసిస్టెంట్ విజయ్ ఏఎన్ఎంలు గౌరీ లక్ష్మి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సంత సెంటర్ వరకు జరిగింది ఈ ర్యాలీలో హెల్త్ సూపర్వైజర్ గిరిజాకుమారి హెల్త్ అసిస్టెంట్ విజయ్ మాట్లాడుతూ ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ పరిధిలోని గ్రామాలు డెంగ్యూ దోమల నుండి కాపాడుకోవడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు రాకుండా దోమతెరలు ఉపయోగించి రానున్న వర్షాకాలంలో డెంగ్యూ మరణాల నుంచి తమను తాము కాపాడుకోవాలని సూచించడం జరిగింది లక్ష్మి కన్నామ్మ పలువురు ఈ ర్యాలీలో పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలనీ అంబులెన్స్ లాగుతూ వినూత్న నిరసన:సిపిఐ

**ఎమ్మిగనూరు మే (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పిలుపుమేరకు శనివారం ఎమ్మిగనూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎంజి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ఓం శాంతి సర్కిల్ లో అంబులెన్స్ ను లాగుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న,సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందనీ ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. నేటి శుక్రవారం ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేస్తూ తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేసింది. ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెరిగాయి.ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. 2012 కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న సందర్భంగా రూ55 రూపాయలు ఉన్న పెట్రోల్ ను మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ113 రూపాయలు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ 2024 మార్చ్ లో ఎన్నికల సందర్భంగా డిజిల్ పెట్రోల్ పై 2 తగ్గించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క,పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముంది. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుంది. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం.అనంతరం ఎంజి పెట్రోల్ బంక్ ముందు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు సమీవుల్లా, రాజీవ్, బజారి, దాదావలి,మాలిక్, మల్లికార్జున గౌడ్,తిమ్మ గురుడు, విజయేంద్ర,ఖాజా, నరసింహులు, ఇస్మాయిల్, వీరాంజిగౌడ్, రఫీక్, ఆంజనేయ, మహేంద్ర, హుస్సేన్,అబ్దుల్,గోపాల్, శ్రీనివా సులు, వెంకటేష్, ప్రభు,నరసప్ప,తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛంద్రా సాకారమే లక్ష్యం


- పేదరికం లేని సమాజం చూడాలన్నదే ఆకాంక్ష
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లటం కాదు.. ఇక్కడకే వలసలు రావాలి
- పిల్లలే సంపద.. ముగ్గురు పుడితే రూ.30 వేలు.. నలుగురైతే రూ.40 వేలు ఇస్తాం
- దేవుడి కరుణిస్తే తల్లికి వందనం పెంచుతాం- ఏపీలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభం
- జులైలో భోగాపురం ఎయిర్పోర్టు ప్రారంభిస్తాం- మూడేళ్లలో నేరడి బ్యారేజీని పూర్తిచేస్తాం
- గ్రామాల్లో మ్యాజిక్ డ్రైన్లు నిర్మిస్తాం- స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు








**నరసన్నపేట (ఆమదాలవలస) ప్రజా జ్యోతి న్యూస్ :** పేదరికం లేని సమాజం చూడాలనేది తన ఆకాంక్ష అని , స్వచ్ఛాంధ్ర సాధించడమే తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నరసన్నపేటకు వచ్చేసిన ఆయన మాట్లాడుతూ, తలసరి ఆదాయం పెంచాలి అనేది తని ప్రధాన లక్ష్యమన్నారు. అన్ని గ్రామాల్లో మురుగు నీటి వ్యర్థాలు పొంగిపొర్లకుండా స్యూ డ్రైన్లను నిర్మిస్తున్నా మన్నారు. ఇంటితో పాటు అన్ని పదిసరాలు, తిరిగే రహదారులు కూడా పరిశుభ్రంగా ఉండాలన్న సంస్కృతి అందరిలో పెరగాలని చెప్పారు. గతంలో పాదయాత్ర చేసినప్పుడు గ్రామాలు పట్టణాల్లో ఊరి చివరలో ఎక్కడ చూసినా చెత్త కనిపించేదని అప్పుడే రహదారులన్నీ పరిశు భ్రంగా మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అందుకే స్వచ్ఛపదం పేరట ఇప్పుడు శాశ్వత కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని ప్రజలకు హితవు వలికారు. అత్యుత్తమ విధానాలను అనుసరించడం వల్లే రాష్ట్రం లోని పంచాయితీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని చంద్రబాబు గుర్తుచేశారు. కందులవారి పల్లె, చిత్తూరు జిల్లాకు, కాణిపాకం ఇలా వేర్వేరు పంచాయితీలు అత్యుత్తమ పనితీరు కనబరిచాయని, ఇవి ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితమని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే ఈ శాఖలో జాతీయ స్థాయిలో 8 అవార్డులు వచ్చాయని, మరిన్ని అవార్డులను రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు దక్కించుకోవాలని ఆయన అకాంక్షించారు. పిల్లలే సంపద.. "సంపద సృష్టించి పేదవాళ్లను కలవాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని



చెప్పాం. పిల్లలే సంపద, అది ఇవాళ చెబుతున్నా మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ. 30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే, రూ.40 వేలు ఇస్లాం పిల్లలు భారమునుకోకూడదు. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతామని సీఎం తెలిపారు. స్వచ్ఛ ఆలోచనలు చేయాలి. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా బాధ్యత కూటమి ప్రభుత్వానిది. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి. తద్వారా సమాజం మారుతుంది. గత పది నెలలుగా స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాము. ఒకప్పుడు పాదయాత్రల సమయంలో చెత్త ఎక్కువ కనిపించేది, చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలి."" ఏపీలో ఆపరేషన్ క్లీన్ స్వీప్..



స్వచ్ఛాంధ్రలో భాగంగా ఇవాళి నుంచే ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రారంభిస్తున్నాం, అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుంది. ఇందులో భాగంగా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతిరోజూ క్లీన్ డ్రైన్లు చేయాలి. నెలరోజులపాటు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. నాలుగు వారాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు మున్సిపాలిటీలు కూడా స్వచ్ఛత అవార్డులు దక్కించుకుంటాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రకి వలసలు రావాలి.. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విశాఖకు గూగుల్ కంపెనీ వస్తే రాయలసీమకు ఫైటర్ జెట్ ప్లాంట్ తీసుకువచ్చామని సీఎం చెప్పారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లటం కాదు.. ఉత్తరాంధ్రకే ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లతో ఉత్తరాంధ్ర దశా దిశా మారుతుందని, లక్ష కోట్లతో రిలయన్స్ కూడా డేటా సెంటర్, కాగ్నిజెంట్, టీసీఎస్ లాంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయని పేర్కొన్నారు. గ...

## ఆ రాష్ట్రంలో క్యాబ్, బైక్ ట్యాక్సీలపై నిషేధం!

నగరాల్లో ఎక్కడికి వెళ్లాలన్నా.. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటివి బుక్ చేసుకుని వెళ్లిపోతుంటారు. అయితే మహారాష్ట్ర స్టేట్ గవర్నమెంట్ క్యాబ్, రైడ్ సేవలను నిలిపివేయాలని.. యాపిల్, గూగుల్ తమ యాప్ స్టోర్స్ నుంచి సంబంధిత యాప్స్ తొలగించాలని నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో అక్రమంగా బైక్, ట్యాక్సీ సేవలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహారాష్ట్రలో బైక్ ట్యాక్సీలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని వాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ సైబర్ విభాగానికి రాసిన లేఖలో వెల్లడించారు. ఆ కంపెనీల యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాపిడోకు అగ్రిగేటర్ లైసెన్స్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడంతో, 2022 చివరిలో బైక్ ట్యాక్సీలతో కొనసాగుతున్న వివాదం ప్రారంభమైంది. రాపిడో సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, జనవరి 2023 నాటికి అన్ని బైక్ ట్యాక్సీ సేవలు నిలిపివేశారు. చివరికి బైక్ ట్యాక్సీల కోసం ఒక అగ్రిగేటర్ విధానాన్ని రూపొందించమని రాష్ట్ర




ప్రభుత్వాన్ని కోరారు.

## భారీ ఈదురు గాలులకు ఎగిసిపడిన గుడిసె పైకప్పు



**ఎమ్మిగనూరు మే 16(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో అకాల వర్షం కురిసింది. ఈ హఠాత్ పరిణామంతో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమవడమే కాకుండా, పలుచోట్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ గాలివాన ధాటికి ఎమ్మిగనూరు మండలం టి.ఎస్. కులూరు గ్రామంలో ఒక పేద రైతు కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది. గ్రామానికి చెందిన సురేష్ అనే రైతు నివసిస్తున్న రేకుల షెడ్డు పైకప్పు గాలికి కొట్టుకుపోవడంతో ఆ నివాసం కాస్తా పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఇంట్లో భద్రపరుచుకున్న బియ్యం, నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు అన్నీ వర్షార్పణమయ్యాయి. కట్టుకున్న గూడు కూలిపోవడమే కాకుండా, కడుపు నింపుకోవడానికి కనీసం గింజ కూడా మిగలకపోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆ బాధిత రైతు కోరాడు. మరోవైపు ఈ ఈదురుగాలుల తీవ్రతకు గోనెగండ్ల మండలం పుట్టపాశం సమీపంలో ప్రధాన రహదారిపై ఒక వృక్షం వేళ్లతో సహా కూలిపడింది. ఈ ఊహించని ప్రమాదంతో ఆ మార్గంలో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామస్తులు చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి

మంత్రి నివాసంలో మర్యాదపూర్వక భేటీ



**ఎటపాక, మే 16 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్--12లో ఉన్న మంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. భద్రాచలానికి చెందిన ప్రముఖ 'సిటీ స్టైల్ జిమ్' కోచ్ జి.వి. రామిరెడ్డి మంత్రి పొంగులేటిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు స్నేహపూర్వకంగా ముచ్చటించారు..ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె. సాహిద్ తదితరులు పాల్గొన్నారు. భద్రాచల ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రి వారితో చర్చించారు.

## బీజేపీ పార్టీ పటిష్టతకు గ్రామ స్థాయి నుండి కృషి చేయాలి. కవిటంలో మండల బిజెపి సమావేశం.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 16.** భారతీయ జనతా పార్టీ పటిష్టతకు గ్రామస్థాయి నుండి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పోడూరు మండల బీజేపీ ఇన్ చార్జి జక్కంపూడి కుమార్ అన్నారు. పోడూరు మండలం కవుటంలో మండల బిజెపి కార్యాలయం వద్ద శనివారం జరిగిన మండల బిజెపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రం అభివృద్ధి లో రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల సహకరిస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు చింతపల్లి రమేష్ శెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్రం అభివృద్ధికి బీజేపీ ఇస్తున్న నిధుల వివరాలను బీజేపీ శ్రేణులు ప్రజలకు తెలియచేయ్యాలన్నారు. మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి పెద్దిరాజు కౌరు నాగబాబు జిల్లా కార్యదర్శి కుచ్చర్లపాటి భారతి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షురాలు బండి జ్యోతి గ్రామ కమిటీ అధ్యక్షులు మేడపాటి ప్రసాద్ రెడ్డి బిజెపి మార్చారాలు పోడూరు మండల బిజెపి మహిళ అధ్యక్షురాలు సి హెచ్ జ్యోతి ఉపాధ్యక్షులు వేంద్ర నరేష్ కుమార్ బీజేపీ కార్యకర్తలు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## బొత్సను మర్యాదపూర్వకంగా కలిసిన మురళీ కృష్ణంరాజు

--మురళీ రాజు సేవా కార్యక్రమాలను అభినందించిన బొత్స



**కాకినాడ జిల్లా మే 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**విశాఖపట్నంలో శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్,శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం,ప్రత్తిపాడు నియోజకవర్గ పరిస్థితులు,ప్రజా సమస్యలు తదితర అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలని బొత్స ముదునూరికి సూచించారు.అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజును బొత్స అభినందించారు.

# పీలేరు మండలంలో రైతు సంఘం
# నాయకుల ఇళ్లకు వెళ్లి రైతుల సమస్యలపై ఆరా

**రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి ఏపీ రైతు సంఘం**

**పీలేరు మే 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని ఏపీ రైతు సంఘం నాయకుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్థన్, జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకుని, రైతు సంఘం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో చర్చించామని తెలిపారు.పీలేరు మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగునీటి కొరత, ఎరువులు--విత్తనాల ధరల పెరుగుదల, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్యుత్ సమస్యలు, వ్యవసాయ రుణభారం రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సబ్సిడీలు, పంట బీమా, నష్టపరిహారం సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ స్థాయిలో రైతు సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్థన్, జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు

**గేదెను ఢీకొట్టి యువకుడికి తీవ్ర గాయాలు!**
**నెల్లిపాక పీహెచ్‌సీకి తరలింపు..**
**శుక్రవారం గుండాల ప్రమాదంలో వ్యక్తి మృతి!**





**ఎటపాక, మే 16 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలో జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు వాహనదారులను వణికిస్తున్నాయి. శనివారం సాయంత్రం అకస్మాత్తుగా గేదె అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఢీకొట్టిన ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, శుక్రవారం ఇదే తరహాలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...వి.ఆర్.పురం గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు శనివారం సాయంత్రం భద్రాచలం నుండి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డిపేట సమీపంలోని విజయవాడ - జగదల్‌పూర్ (ఎన్‌హెచ్-30) జాతీయ రహదారి శివారుకు చేరుకోగానే, రోడ్డుపై ఉన్న గేదెను సతీష్ బైక్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు సతీష్ బైక్‌పై నుంచి రోడ్డుపై పడిపోవడంతో అతని తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సీ) తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. శుక్రవారం గుండాల.. శనివారం వెంకటరెడ్డిపేట! ఎన్‌హెచ్-30 జాతీయ రహదారిపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. సరిగ్గా శుక్రవారం సాయంత్రం ఇదే సమయానికి, ఇదే తరహాలో గుండాల సమీపంలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఆ ప్రమాద ఘటన మరువక ముందే, మళ్లీ 24 గంటలు తిరక్కుండానే శనివారం సాయంత్రం వెంకటరెడ్డిపేట వద్ద అదే తరహా ప్రమాదం పునరావృతం కావడం, యువకుడు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. జాతీయ రహదారులపై పశువుల సంచారాన్ని అరికట్టాలని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చంద్రబాబు అవలంబిస్తున్న విధానాలు . అభివృద్ధి వల్లే దిక్కు తోచని పరిస్థితులలో మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి పార్టీ

**నవరత్నాలు అనిమోసం చేసిన వైసీపీ**
**పార్టీక్రికెట్ టీం 11 కే పరిమితం చేసిన ప్రజలు**
**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**

**వీరబల్లి మే 16 ప్రజా జ్యోతి** గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల అవినీతి దోపిడీ విధ్వంసం విపరీతంగా పెరిగింది కాబట్టే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.శనివారం నాడు ఫోకస్ బూతుల పరిశీలనలో వీరబల్లె మండలంలో మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ ఆధ్వర్యంలో గడికోట వీరబల్లి మండలాలలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ వైసీపీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని చంద్రబాబు చేస్తున్నఅభివృద్ధి చూసి ఓర్వలేక ప్రభుత్వంపై పసలేని మాటలు మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డికి మరియు వారి బ్యాచ్ కి ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదని తెలియజేశారు రాష్ట్రాన్ని గత వైసిపి ప్రభుత్వంలో అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఎంతో ఆత్మస్థైర్యముతో రాష్ట్రాన్ని గట్టెక్కిస్తుంటే ప్రతిరోజు 18 గంటలు కష్టపడి రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తుంటే అది చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి విమర్శించడం సబబు కాదు అని తెలిపారు వీరబల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని వైసిపి పార్టీ భూస్థాపితం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డప్ప అలీ చాంద్ బాషా మరియు బూత్ ఇంచార్జీలు యూనిట్ ఇంచార్జి లు పాల్గొన్నారు.



# కూనవరం మండలంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యటన







**పార్టీ కార్యకర్తలను పరామర్శించి...**
**గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం**

**కూనవరం, మే 16 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరం మండలంలో మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లింగాపురం పంచాయతీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పులి బజారును, పెద్దఆర్కూరు పంచాయతీ రేపాక గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త ఆసు రత్తయ్యను ఆమె పరామర్శించారు. అనంతరం మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశమై పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి అనుబంధ కమిటీల ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ధనలక్ష్మి సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గుజ్జా బాబు, జిల్లా ఆర్గనైజింగ్ సభ్యుడు అరవ దివాకర్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు నోముల కొండలరావు, జడ్పీటీసీ గుజ్జా విజయబాబు, ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీ మడకం పూర్ణ, మండల మహిళా అధ్యక్షురాలు కొమ్మని సునీత, కొక్కిరేణి వీర్రాజు, కలువ నాగేశ్వరరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా రోడ్లకు ఇరువైపులా చెత్త తొలగింపు




గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. లక్ష్మీదేవి సూచనల మేరకు ఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన శానిటేషన్ సెక్రటరీ శ్రీధర్ శనివారం పట్టణంలోని 60 అడుగుల రోడ్డు, గుత్తి రోడ్డు ఇరువైపులా ఉన్న కాలువలపై పేరుకుపో యిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తకుప్పలను జెసిబి ద్వారా తొలగించి, ట్రాక్టర్ల ద్వారా తరలించారు. సమిష్టి శ్రమదానంతో రోడ్ల వెంట చెత్త వేయకుండా, ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను మరియు వీధులను పరిశుభ్రం గా ఉంచుకోవాలని ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రతీ రోజూ ఉదయం కొంత సమయం తమ పరిసరా లను శుభ్రపర చాలని, తద్వారా రాష్ట్ర లక్ష్యమైన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించవచ్చని ప్రజలకు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాము

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు మే 16 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే అందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ నారాయణ స్వామి తో కలిసి స్థానిక గుంతకల్లు పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చి ప్రజలనుండి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో తనకు తెలియజేస్తే మీ సమస్య పరిస్కారం చేస్తామని ఇక్కడే తీరే సమస్య అయితే వెంటనే సంబంధిత అధికారి తో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలిపారు, దీర్ఘ కాలిక సమస్యలను పార్టీ ఆఫీస్ కి పంపడం జరుగుతుం ది అని తెలిపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని కచ్చితంగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశా రు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి పారాయణం నిర్వహిస్తున్న భక్తులు





ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం మరుట్ల గ్రామపంచాయతీ పొలంలో గల వెలసినటువంటి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా పెనకచర్ల డ్యామ్, కోనేపల్లి, కత్రిమల గ్రామానికి చెందిన రైతులు భక్తులు పాల్గొని శ్రీ సిద్దేశ్వర స్వామి పారాయణం నిర్వహించారు. అమావాస్య సందర్భంగా పారాయణంను నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## భద్రమైన మహిళలు. మత్తు రహిత సమాజం మా లక్ష్యం

**రామాపురం మండల ఎస్సై శివకుమార్**




**రామాపురం మే 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం పోలీసు వారు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు రామాపురం మండల ఎస్సై శివకుమార్ గారి పర్యవేక్షణలోపలు గ్రామాలలో మహిళలపై అన్యాయాలు. మారక ద్రవ్యాలు. మరియు జూదంపై. ప్రజలకు అవగాహన. పల్లెలలో ఎవరైనా జూదమాడిన కొత్తవారు కనిపించిన. మాదకద్రవ్యాలు. కోడి పందాలు. పేకాట. మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఏవైనా జరిగితే తక్షణమే ప్రజలు అప్రమత్తమై రామాపురం పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్ని గ్రామాల ప్రజలకు రామాపురం పోలీస్ వారు తెలియజేయడం ప్రచారం చేయడం జరిగినది. ఎవరైనా తగు సమాచారాన్ని అందించినచో వారి వివరాలు గోప్యంగా ఉంచబడదని తెలియజేశారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కూనవరం, కూటూరులో అవగాహన ర్యాలీలు

**దోమల నివారణే డెంగ్యూ నియంత్రణకు మార్గం**

**-- డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర**

**కూనవరం, మే 16 (ప్రజాజ్యోతి):** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పోలవరం జిల్లా కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, మెదడు వాపు (ఎన్సెఫలైటిస్) వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా



చూసుకోవాలని సూచించారు. అలాగే రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప వైద్యుడిని సంప్రదించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభించే చికిత్సను పొందాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్



శ్రీనివాసమూర్తి దొరతో పాటు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు డెంగ్యూ నివారణలో భాగస్వాములు కావాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు

# అర్ధరాత్రి వ్యూహం తెల్లవారుజామున మెరుపు దాడి అన్నమయ్య జిల్లాలో పోలీసుల 'ఆపరేషన్ వజ్రప్రహార్'







**మదనపల్లి, మే 16 ప్రజా జ్యోతి** శాంతిభద్రతల పరిరక్షణే శ్వాసగా, ప్రజల సురక్షిత జీవనమే పరమావధిగా అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ శనివారం తెల్లవారుజామున అత్యంత పకడ్బందీగా రెండు భారీ నిఘా ఆపరేషన్‌లను నిర్వహించింది. జిల్లాను నేరరహితంగా మార్చడానికి, సమాజానికి ముప్పుగా పరిణమిస్తున్న శక్తుల ఆటకట్టించడానికి జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు "ఆపరేషన్ వజ్రప్రహార్" నిర్వహించారు. ఈ వ్యూహాత్మక చర్య శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత, జిల్లా అంతా ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయంలో అత్యంత నిశ్శబ్దంగా మొదలైంది. మదనపల్లె, రాయచోటి సబ్ డివిజన్లలోని సమస్యాత్మక ప్రాంతాలే లక్ష్యంగా పోలీసులు కార్యాచరణకు సిద్ధమయ్యారు. సరిగ్గా సమయం ఉదయం 4:00 గంటలు కోడికూత కూడా వినబడని ఆ కారుచీకట్లో ప్రజల రక్షణ కోసం పోలీస్ బలగాలు అడుగులు వేశాయి. మదనపల్లె డీఎస్పీ శ్రీమతి బి. పావని గారి నేతృత్వంలో 105 మంది, రాయచోటి డీఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ గారి నేతృత్వంలో 61 మంది మొత్తం 166 మంది నిబద్ధత గల పోలీస్ అధికారులు, సిబ్బంది ఏకకాలంలో రంగంలోకి దిగారు. ఎవరికీ ఎటువంటి ముందస్తు సమాచారం లీక్ కాకుండా, అత్యంత రహస్యంగా మదనపల్లె తాలూకా పరిధిలోని కోళ్లబైలు జగన్ కాలనీ, కలకడ మండలం బంగారువాండ్లపల్లి గ్రామాలను పోలీసులు చుట్టుముట్టారు. నిశ్శబ్దంగా సాగిన ఈ మెరుపు తనిఖీలు (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో క్షేత్రస్థాయి సిబ్బంది వీధుల్లో సోదాలు నిర్వహిస్తుండగా, భూతలం నుండి ఎవరూ తప్పించుకోకుండా నిఘాను మరింత పటిష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అధునాతన డ్రోన్ కెమెరాల ద్వారా గ్రామాలపై గగనతలం నుంచి పర్యవేక్షణ చేపట్టారు. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని నిశితంగా పరిశీలిస్తూ అసాంఘిక శక్తుల కదలికలను గుర్తించేలా నిఘా కొనసాగించారు. ఈ అధునాతన నిఘా వ్యవస్థతో గ్రామాల్లోని ప్రతి సందు, పొదలు మరియు నిర్మానుష్య ప్రాంతాలను కంట్రోల్ రూమ్ స్క్రీన్లపై నిరంతరం పర్యవేక్షించారు. పోలీసులు పన్నిన ఈ రక్షణ వలయంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా సాగాయి. రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తూ, నెంబర్ ప్లేట్లు మార్చి, సరైన రికార్డులు లేకుండా తిరుగుతున్న వాహనాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆయా ప్రాంతాలలో అనుమానాస్పదంగా ఉన్న మొత్తం 133 వాహనాలను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీ చేయగా పక్కా ఆధారాలు లేని 78 వాహనాలను స్పాట్‌లోనే స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందులో 71 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లు మరియు ఒక ట్రాక్టర్ ఉన్నాయి. చట్టపరమైన పూర్తి పత్రాలు సమర్పించిన తర్వాతే ఈ వాహనాలను విడుదల చేయడం జరుగుతుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అయితే పోలీస్ శాఖ అంటే కేవలం తనిఖీలు, కేసులు మాత్రమే కాదు ప్రజలతో మమేకమయ్యే రక్షకులు అని నిరూపిస్తూ, తనిఖీల అనంతరం మదనపల్లెలో 300 మంది, కలకడలో 210 మంది ప్రజలను ఒకచోటకు చేర్చి ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. స్థానిక శాంతిభద్రతల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. "మీ ప్రాంతాల రక్షణే మా బాధ్యత. ఊర్లోకి కొత్త వ్యక్తులు వచ్చినా, లేదా ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనించినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించండి" అని స్థానికుల్లో ధైర్యాన్ని నింపారు. అనంతరం సమాజ శ్రేయస్సు కోసం, నేరాల నిర్మూలన కోసం ప్రజలందరితో కలిసి పోలీసులు, ఈగల్ టీమ్ సిబ్బంది "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేయించారు. ప్రజలు, పోలీసులు కలిసికట్టుగా నిలబడిన ఆ క్షణం ఈ ఆపరేషన్‌కే మకుటాయమానంగా నిలిచింది. యువత భవిష్యత్తును పాడుచేస్తూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (గంజాయి, డ్రగ్స్) ముఠాలను వేరుతో సహా తొలగించడమేనని. ఈ సందర్భంగా డిఎస్పీ లు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై జిల్లాలో గంజాయి రవాణా చేసినా, విక్రయించినా పాత నేరస్థులైనా, కొత్త వారైనా సరే.. పీడీ యాక్ట్, పి.ఐ.టి, ఎన్‌డీపీఎస్ చట్టాల కింద అత్యంత కఠినమైన జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం.. ప్రతి పల్లెలో, పట్టణంలో ఆటోలకు మైకులు కట్టి, గంజాయి మహమ్మారి వల్ల కుటుంబాలు ఎలా రోడ్డున పడతాయో వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని కోరుతున్నారు. ప్రజలు తమ పరిసరాలలో గంజాయి విక్రయాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా భయపడకుండా వెంటనే స్థానిక పోలీసులకు లేదా 100 / 112 నెంబర్లకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమా...

# ర్యాంపు నిర్వహణకు పెట్టుబడులు భారం కావడంతో పలు ఇసుక ర్యాంపుల మూత





**.పేరు కోసం మాత్రమే ఇసుక ర్యాంపులు నిర్వహణ**

**డబ్బులు దండుకోవడానికి కాదు ర్యాంపు నిర్వహకుల వెల్లడి**

**తాళ్లపూడి, మే 16, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండల పరిధిలో ఇసుక ర్యాంపులు పై పెట్టిన పెట్టుబడి రావడం లేదని నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పలు ఇసుక నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణ రంగానికి ఇబ్బంది కలగకుండా, మరియు పుష్కరాల పనులకు ఉపయోగపడేలా తాళ్లపూడి మండల పరిధి రీచ్ లలో ప్రభుత్వ నిబంధనలు మేరకే స్టాక్ పాయింట్లు ఇసుక నిలువలు చేస్తున్నామని అధిక ధరల కోసం కాదు అని తేల్చి చెబుతున్నారు. ఈ స్టాకుల వల్ల లాభం వస్తుందో నష్టం వస్తుందో తెలియదు అని వాపోతున్నారు. ప్రభుత్వానికి చేరవలసిన ఇసుక డబ్బులు ప్రభుత్వానికి చేరుతున్నాయని అన్నారు. ఈ మధ్య కాలంలో ఇసుక అమ్మకాలు లేని కారణంగా కొన్ని ర్యాంపులు మూత కూడా పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక నిర్వాహకులు భారీ పెట్టుబడులు పెట్టి నష్టం చవి చూడవలసి వస్తుందని అన్నారు. ర్యాంపు ల నిర్వహణ, చాలా కష్టతరంగా ఉందని తమ బాధను వెళ్లగక్కుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువగా అమ్ముతున్న ఇసుక అమ్మకాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక వ్యాపారస్తులు అక్రమార్జన చేసే దొంగలుగా సమాజంలో ముద్ర వేసుకోవడం తప్ప లాభాలు రావడంలేదని పలు ఇసుక ర్యాంపు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ వ్యాపారం జరగకుండా రాత్రి వేళల్లో భూగర్భ గనుల శాఖ, ఇరిగేషన్ శాఖ ప్రతినిత్యం ఇసుక రీచ్ లలో పర్యవేక్షణ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు

## సమాజ భాగస్వామ్యంతో నే డెంగ్యూ నివారణ

**సబ్ యూనిట్ అధికారి జయరామయ్య**



**లక్కిరెడ్డిపల్లి మే 16 ప్రజా జ్యోతి** సమాజ భాగస్వామ్యం తోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల బస్టాండ్ సర్కిల్ నందు జరిగినది. సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్య, మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని సబ్ యూనిట్ అధికారి జయరామయ్య అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకుమండలం లోని లక్కిరెడ్డిపల్లి గ్రామం మూడు రోజుల కూడలి సర్కిల్ నందు స్థానిక పి. హెచ్. సి దేవలంపల్లి మరియు కోనంపేట సిబ్బందితో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ నాజియా మెహతాబ్. మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్ గా గుర్తింతించినది. తీవ్ర జ్వరం,చలి,తలనొప్పి,నీరసం,వాంతులు,వికారం,కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం,శరీరం పై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. నివారణాచర్యలు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం .చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. .ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. ధోమతెరలు వాడాలి కిటికీలకు మెష్ కొట్టించాలి. ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. .ప్రతీ రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు,కిటికీలు మూసివేయాలి. కాలువలలో చెత్తవేయరాదు. ప్రజలు వేసవిలో నీటి సమస్య వల్ల నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టడం జరుగుతుంది. కావున ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలి.

## కాలువగట్టు ఆక్రమణలు తొలగించాలని కోరుతున్న రైతులు



**తాళ్లపూడి, మే 16, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పరిధిలో పంటలకు అనువుగా నీరు అందించే గూటాల పంప్ హౌస్ కాలువ గట్టు ఆక్రమణలకు గురి అవుతుందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ పొలాలకు వ్యవసాయ పనుల నిమిత్తం రాత్రనక పగలనక కాలినడకన, సైకిళ్లపై ,మోటారు సైకిళ్ళ పై రాత్రనకా పగలనక పంట పొలాలకు నీరు పెట్టడానికి కాలువ గట్టు ద్వారా రాకపోకలు సాగిస్తూ ఉంటారు అదేవిధంగా పంట చేతికి అందిన తరువాత ట్రాక్టర్ పై పంటను గ్రామాలకు తరలిస్తారు. అటువంటి కాలువ గట్లు అక్రమణలకు గురవుతున్న అధికారులకు కనిపించడం లేదని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాళ్లపూడి సమీపంలో కాలువ గట్టు మరింత అక్రమణలకు గురై పొలాలకు వెళ్లే దారి కూడా లేకుండా చేస్తున్నారని ఆక్రమించుకోవడమే కాకుండా ఆక్రమణదారులు కాలువకు అటు ఇటు అడ్డుగా గేట్లు మరియు కంచెలు అడ్డుకడుతున్నారని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది వ్యక్తులు పంట కాలువలోకి మురుగునీరు వదులుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కబ్జాలపై దృష్టి సారించి రైతన్నలకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## రోడ్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు 77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్,మార్కింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

## సైబరాబాద్‌లో కొత్త తరహా సైబర్ నేరం

**హైదరాబాద్ :** సైబరాబాద్ లో సరికొత్త తరహా సైబర్ నేరం బయటపడింది. ఈ సిమ్ ను ఫిజికల్ సిమ్ గా మార్చాలనీ బ్యాంక్ అధికారుల పేరుతో బాధితుడికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసారు. ఈ సిమ్ ను చేంజ్ చేసి జనరల్ సిమ్ గా మార్చి తాము పంపిన ఫోన్ లో వేయండి అని నమ్మించారు. మోటోరాల ఫోన్ ను బాధితుడికి పంపి ముందుగానే కొన్ని యాప్ లను పెట్టారు. తరువాత బాధితుడి ఖాతాలో ఉన్న 77 లక్షలు రూపాయలు కాజేసారు సైబర్ నేరగాళ్లు. సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్ లో ఒక చెట్టు కింద కూర్చుని ఈ తరహా సైబర్ నేరానికి సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్నారు. అచ్చం జాంతార తరహాలో నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ నేరంలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసారు. 15 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నెల రోజుల పాటు వెస్ట్ బెంగాల్, ఢిల్లీ లో ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ వెల్లడించారు.

## కోదాడ లో "బడిబాట"

**కోదాడ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం "బడిబాట" (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన పథకం మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి వసతులను వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, బడి వయసు పిల్లలు ఎవరూ బయట ఉండకుండా చూడాలని కోరారు. టాపర్లకు అభినందనల జల్లు:ఇదే వేదికపై, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థినులు కట్టికోల పూజశ్రీ మరియు మాలవతు పవిత్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

# కంబదూరు మండల వ్యాప్తంగా బడి పిలుస్తుంది

## ప్రైవేట్ బడులు వద్దు - సర్కార్ బడులే ముద్దు

## మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్మోహన్, లు







**కంబదూరు మే 16 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా శనివారం కంబదూరు మండలంలోని తిమ్మాపురం, నూతిమడుగు, గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రత్యేక రథం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని మండల విద్యాధికారులు ఉమాపతి , మదన్మోహన్, లు తెలిపారు.మండలంలోని 42 గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ బడులే వద్దు-సర్కార్ బడులే ముద్దు"అనే నినాదంతో విద్యాశాఖ అధికారులు ఈ ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు అవగాహన అవగాహన కల్పించి బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం పై విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మరియు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుంది. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షతులైన, అనుభవ జ్ఞానులైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని వారు పేర్కొన్నారు. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వ బడుల్లో చేర్పించి మెరుగైన భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమానికి మండల వ్యాప్తంగా తల్లితండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తుందని గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్సి, సిబ్బంది రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి స్వర్ణయుగం

- అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్
- సంక్షేమం ,అభివృద్దే లక్ష్యంగా కూటమి పాలన
- దిగ్విజయంగా జరిగిన యూనిట్ ఇంచార్జి ల శిక్షణా తరగతులు
- పాల్గొన్న ఎచ్చెర్ల ఒకటవ యూనిట్ ఇంచార్జి కంచరాన సూరన్న నాయుడు

**మంగళగిరి , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ,టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం లో అడుగు పెట్టిందని ఎచ్చెర్ల ఒకటవ యూనిట్ ఇంచార్జి కంచరాన సూరన్న నాయుడు అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యూనిట్ ఇంచార్జి ల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ శ్రేణులను బలోపేతం చేయడం ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంచరాన సూరన్న నాయుడు మాట్లాడుతూ సంక్షేమం , అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ నాయకత్వం దిశానిర్దేశం చేశారన్నారు. ఒక వైపు ఇచ్చిన మాటకు కట్టబడి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మరో వైపు రాష్ట్ర అభివృద్ధి దిశగా పోలవరం , రాజధాని నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్ని చేపడుతూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుం దన్నారు. యువనేత నారా లోకేష్ పార్టీని సాంకేతికతో మరింతగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల్లో భాగంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి చేతుల సూరన్న నాయుడు సర్టిఫికెట్ అందుకున్నారు.



# దూరదర్శిని పల్లెటూరి జ్ఞాపకాలతో సరికొత్త వినోదం

వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన గ్రామీణ నేపథ్య కథలు
తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఇష్టమే. అదే కోవలో పక్కా పల్లెటూరి సామాజిక
అంశాలతో, నవ్వులు పూయించే పాత్రలతో 'దూరదర్శిని ప్రేక్షకులను అలరిస్తుంది
మన ఊరి కథ మనందరి వ్యథ నవ్వుల జాతర - అదే 'దూరదర్శిని"వినోదానికి
కొత్త కిటికీ"అచ్చమైన పల్లెటూరి పరిమళంఈ 'దూరదర్శినిసినిమాను ఆదరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక
ధన్యవాదాలు'దూరదర్శిని చిత్ర బృందాన్ని ఘనంగా శాలువాతో సత్కరించి,సన్మానించిన లయన్స్ క్లబ్ రిజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్







**రాయచోటి మే 16 ప్రజా జ్యోతి** నేటి యాంత్రిక జీవనంలో కాసేపు మన మూలాలను గుర్తు చేసుకుంటూ, హాయిగా నవ్వుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా ఇది. ముఖ్యంగా యువతకు తమ తల్లిదండ్రుల కాలం నాటి పరిస్థితులు ఎలా ఉండేవో తెలుసుకోవడానికి 'దూరదర్శిని' ఒక చక్కని మార్గం అని అన్నారు ఆ చిత్రం హిరో బొజ్జ సువిక్షత్ రెడ్డి,లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ షేక్ మహమ్మద్ ,దేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి .అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రసాద్ హాల్ నందు ప్రేక్షకులతో కలిసి చిత్ర బృందం సందడి చేశారు.చిత్ర బృందానికి అయన అభిమానులు బాణాసంచాలు పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు.హిరో తో ఫోటోలు దిగేందుకు పిల్లలు పెద్దలు ఉత్సాహం చూపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90ల నాటి స్వచ్ఛమైన పల్లెటూరి ప్రేమకథ ను నేటి ఆధునిక కాలంలో కూడా అలనాటి జ్ఞాపకాలను, పల్లెటూరి స్వచ్ఛతను వెండితెరపై చూడాలని ప్రేక్షకులు కోరుకుంటారు. అటువంటి ఒక వింటేజ్ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామానే 'దూరదర్శని'. రూపొందిం చమన్నారు. 90వ దశకంలో గోదావరి జిల్లాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. 'మట్టపరు' అనే ఒక అందమైన గ్రామం లో కులమతాలకు అతీతంగా ఊరి జనం ఎలా కలిసిమెలిసి ఉండేవారో ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించా మన్నారు.కేవలం ప్రేమ మాత్రమే కాకుండా, చదువు ప్రాముఖ్యత మరియు తల్లిదండ్రుల అనురాగం ఎంత గొప్పదో తెలిపే సందేశం ఈ చిత్రంలో ఉందన్నారు.అప్పటి కాలం నాటి రేడియోలు, సైకిల్ ప్రయాణాలు మరియు మొదటిసారి గ్రామంలోకి 'దూరదర్శని' (టీవీ) వచ్చినప్పుడు కలిగే ఉత్సాహం ప్రేక్షకులను మళ్ళీ పాత రోజుల్లోకి తీసుకెళు ందన్నారు. హీరో హీరోయిన్లతో పాటు కమెడియన్ భద్రం, లావణ్య రెడ్డి తమ నటనతో ప్రేక్షకులను ఎంతో అక్కట్టుకున్నయన్నారు. కార్తికేయ కొమ్మి పల్లెటూరి వాతావరణాన్ని, ఎమోషన్స్‌ను చాలా సహజంగా తెరకెక్కిం చారని, వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించి నట్లు గుర్తు చేశారు.గోదావరి జిల్లాల పచ్చదనం, నాటి ఇళ్ళు మరియు మనుషుల స్వచ్ఛత సినిమాకు ప్రధాన బలమని,"మీ చిన్ననాటి జ్ఞాపకాలను పలకరించే మధుర కావ్యం మన 'దూరదర్శని!" అని అన్నారు.భవిష్యత్తులో కుడా మంచి మంచి సినిమాలు తీయాలని వారు ఆకాక్షించారు.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు.

**అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం**

ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈవో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నారు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందని, ఙశీవతీం.వఎఱ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు. "వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మట్నదలవుతుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తాం. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ఒకటి పూర్తి చేసి మళ్లీ మాకు ఇవ్వాలి. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం" – సుదర్శన్ రెడ్డి, సీఈవో

# బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ

-మొదటిపేజీ తరువాయి



జారీ చేశారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా బంధువులు, స్నేహితుల ఇళ్లపై పోలీసులు నిఘా పెట్టారు. భగీరథ్ కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. బంజారాహిల్స్‌లోని అతని తండ్రి నివాసానికి వెళ్లిన ఓ బృందం గంటపాటు తనిఖీలు చేసింది. అనంతరం అక్కడి నుంచి పోలీసులు వెళ్లిపోయారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లోని సన్నిహితులు బంధువుల ఇళ్లల్లో మరో మూడు బృందాలు నిఘా పెట్టాయి. వీటితో పాటు కరీంనగర్‌లో మరో బృందం గాలిస్తోంది. ఉదయం నుంచి బండి భగీరథ్ లొంగిపోతారని ప్రచారం సాగింది. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం వద్ద, పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడవద్దనే కోణంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో తీవ్రంగా పరిగణిస్తోంది.

**మరోరోజు విచారణకు వస్తా**

ఈనెల 12 న బండి భగీరథ్ హైకోర్టులో ముందస్తు బెయిల్? పిటిషన్ వేశారు. అదే రోజు పేట్ బషీరాబాద్ పోలీసులు బుధవారం స్టేషన్?కు రావాలని నోటీసులు జారీచేశారు. వీటికి బండి భగీరథ్ గైర్హాజరయ్యారు. తరువాత మరోసారి విచారణకు హాజరవుతానని పేట్ బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తామని మెయిల్?లో వెల్లడించారు.

**ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేము**

పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ బండి భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు విచారణ చేపట్టారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం బాలిక వాంగ్మూలం పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**పారిపోవడం సరైన పద్ధతి కాదు**

మరోవైపు ఇదే కేసు గురించి సీఎం రేవంత్ ?రెడ్డి మాట్లాతుతూ, బండి సంజయ్? తీరు నైతికంగా సరైనది కాదని పేర్కొన్నారు. నేరారోపణలు వచ్చేసరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు పారిపోవడం సరైన పద్ధతి కాదని వెల్లడించారు. త్వరగా అతడిని అప్పగించాలని కోరారు. ఈ పరిణామాల తరువాత పోలీసులు ఇవాళ బండి భగీరథ్?పై లుక్? ఔట్ నోటీసులు జారీచేశారు.

# తెలంగాణలో సర్ చిచ్చు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' చిచ్చు రేపుతోంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియ ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య యుద్ధానికి దారితీసింది. అయితే, ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ వహిస్తున్న మౌనం రాజకీయ వర్గాల్లో పెను చర్చకు దారితీస్తోంది.ఓటరు జాబితాలో బోగస్ ఓట్లు, డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడమే 'సర్' లక్ష్యమని కేంద్రం చెబుతున్నా, బీజేపీయేతర పార్టీలు మాత్రం దీనిని ఒక రాజకీయ ఆయుధంగా చూస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ తీవ్ర వివాదాలకు కేంద్ర బిందువైంది. పశ్చిమ బెంగాల్లో లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ముఖ్యంగా అక్రమ వలసదారుల పేరుతో మైనార్టీ వర్గాల ఓట్లు గల్లంతు చేశారని, తద్వారా బీజేపీ లబ్ధి పొందిందనే వాదన బలంగా వినిపించింది.బీహార్ లో కూడా ఆర్జేడీ, కాంగ్రెస్ వంటి పార్టీలు సర్ విధానాన్ని వ్యతిరేకించాయి. పారదర్శకత లేని తొలగింపులు ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని విమర్శించాయి. ఈ రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు వీధుల్లోకి వచ్చి పోరాడితే, తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది.టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ను కలిసి ూఎఖీపై తన అభ్యంతరాలను వ్యక్తం చేసింది. పౌరసత్వ చట్టాన్ని సాకుగా చూపి మైనార్టీల ఓట్లను తొలగించవద్దని, 14 రకాల గుర్తింపు కార్డుల్లో దేనిని చూపించినా ఓటరుగా గుర్తించాలని కోరింది. నిజామాబాద్, భైంసా, బోధన్ వంటి ప్రాంతాల్లో మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉండటంతో, అక్కడ 'సర్' ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.దేశవ్యాప్తంగా బీజేపీయేతర పక్షాలు 'సర్'పై గళమెత్తుతుంటే, బీఆర్ఎస్ మాత్రం ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. దీని వెనుక బలమైన రాజకీయ లెక్కలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. మైనార్టీల ఓట్ల కోసం 'సర్'ను వ్యతిరేకిస్తే, మెజారిటీ హిందూ ఓటర్లలో వ్యతిరేకత వస్తుందని కేసీఆర్ భావిస్తున్నారనే సందేహం కలుగుతోంది. ఇప్పటికే మైనార్టీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో, ఇప్పుడు వారి కోసం పోరాడి ఉన్న హిందూ ఓట్లను పోగొట్టుకోవడం ఎందుకని బీఆర్ఎస్ భావిస్తుండవచ్చు. ఇటీవల ప్రధాని మోడీ పర్యటనపై కూడా బీఆర్ఎస్ పెద్దగా స్పందించలేదు. 'సర్' వంటి విధానపరమైన అంశాల్లో బీజేపీని విమర్శించకపోవడం ద్వారా, కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పాతబస్తీ వంటి చోట్ల ఎంఐఎం బలంగా ఉంది.అక్కడ ఓట్లు తొలగించినా ఎంఐఎంకే నష్టం తప్ప తమకేమీ కాదనే ధీమా కూడా బీఆర్ఎస్‌లో ఉండవచ్చు.ఒకవైపు కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి ఎన్నికల సంఘం చుట్టూ తిరుగుతోంది. ఎంఐఎం తనదైన శైలిలో పోరాటానికి సిద్ధమవుతోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,